The Largest Circulated
News Fortnightly

RNI No. 52996/95
APTEL04580

# స్వర్ణదీపిక

జాతీయవాద, లౌకిక, ప్రజాస్వామ్య, రాజకీయ చైతన్య పత్రిక

Since 1993

## జగన్ మతం కేంద్రంగా మారిన ఎపి పాలిటిక్స్!?

అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో "బైబిల్" "క్రిస్టియానిటీ" అంటూ గొంతు మార్చిన నాయుడు

మిగతా 4వ పేజీలో



సంపుటి 31 - సంచిక 5 | 05 మార్చి 2026 | పబ్లిషర్ / ఎడిటర్ : బెల్లంకొండ శివాజి రాజు | సంవత్సర చందా 500/-రూ॥లు, | విజయవాడ | swarnadeepika1993@gmail.com

## భారత్, ఇజ్రాయేల్ బంధం ఇప్పటిది కాదు...



2017లో తొలిసారి ఇజ్రాయేల్‌లో అడుగుపెట్టిన ప్రధాని మోది 2026 ఫిబ్రవరి 25న మరోమారు అడుగు పెట్టారు.

ఈ సందర్భంగా ప్రధాని మోది, ఇజ్రాయేల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహు కలుసుకుని ఆత్మీయ పలకరింపులు చేసుకున్నారు. ఆ తదనంతరం ఇజ్రాయేల్ పార్లమెంట్‌లో ప్రధాని మోది ప్రసంగించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉగ్రవాదం ఎక్కడవున్నా శాంతికి ముప్పేనని నొక్కి చెప్పారు.

(మిగతా 3వ పేజిలో)




వినమ్ర సంచార సువార్త సేవకుడు పెద్దన్న ఏసన్న ప్రారంభించిన హోసన్నా మినిస్ట్రీస్ 49వ గుడారాల పండుగలు అత్యంత వైభవంగా ముగించబడినవి. ఏసన్న గుండెను తాకుతూ నిర్వాహకుల గాన కంఠాలతో అశేష భక్త ప్రజావాహిని క్రీస్తులో తదాత్మ్యత చెందాయి.

## "కలెక్టర్" ప్రాభవాన్ని పెంచిన "శ్రీ లక్షీశా"



జిల్లా స్థాయిలో ఏ సమస్య పరిష్కారం కావాలన్నా కలెక్టర్ గారిదే తుది నిర్ణయం... అంటే దాదాపు సుప్రీంకోర్ట్ స్థాయి అన్న మాట....

కొన్ని సంవత్సరాలుగా ప్రజలు కలెక్టర్ని మర్చిపోతున్నారేమో అనిపిస్తోంది. రాజకీయ నాయకుల వెంట పరిగెట్టడం పరిపాటయింది. కలెక్టర్లు ప్రజా ప్రతినిధులకు ఫాలోయర్స్‌గా మారిపోతున్న కాలంలో ప్రస్తుతం మనం ఉన్నామేమో అన్పిస్తుంది.

కొంతమంది బ్యూరోక్రాట్స్ వల్ల ప్రజలకు కలెక్టర్లకు మధ్య దూరం ఏర్పడింది. ఈ పరిస్థితిలో మార్పు రావాలి. కలెక్టర్లను నేరుగా ప్రజలు కలవగలిగిన నాడు పౌరులు వారి వారి కష్టనష్టాలు చెప్పుకోగలరు. గత 70 ఏళ్లలో మంచి పేరు ప్రతిష్టలు సంపాదించిన కలెక్టర్లు ఉన్నారు. నేరుగా

(మిగతా 6వ పేజిలో)

## చిన్న పత్రికలపై వివక్ష తగదు

గత ప్రభుత్వం చిన్న పత్రికలను దూరం చేసుకుంది. నేడు కూటమి ప్రభుత్వం కూడా అదే తరహాలో వ్యవహరిస్తే నష్టాన్ని చవి చూస్తుందని కాపు పొలిటికల్ జెఎసి ఛైర్మన్ వేల్పూరి శ్రీనివాసరావు తీవ్ర ఆరోపణ చేసారు. చిన్న పత్రికలను నాశనం చేయాలనుకోవటం అది వారికే నష్టం కలుగజేస్తుంది. ప్రభుత్వం ఇచ్చే ప్రకటనలు చిన్న పత్రికలకు ఊపిరి వంటిదని అన్నారు. మినిమం నెలకు ఒక లక్ష రూపా॥లు కనీసంగా ప్రకటనల రూపంలో ఇవ్వాలని డిమాండ్ చేసారు. దాదాపు సొంత మీడియా దిన పత్రికలకు కోట్ల రూపా॥లు కుమ్మరించాలనుకోవడం భవిష్యత్తులో వారికే నష్టం.

## సోషల్ మీడియా ద్వారా వచ్చే సవాళ్ళను ఎదుర్కోవాలి

- సోషల్ మీడియా ద్వారా వచ్చే సవాళ్ళను ఎదుర్కోవడానికి ఈ తరం సిద్ధపడాలి.
- కంటెంట్ అప్‌లోడింగ్ ముందుగానే వివరణహక్కు చట్టం రూపొందాలి.
- భావ ప్రకటన, స్వేచ్ఛ ఈ రెంటికి బాధ్యత కలిగిన సమన్వయ కర్తలు ఉండాలి.
- సోషల్ మీడియా నిర్వాహకుల నుండి జవాబుదారీతనం ఉండాలి.

– సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జెకె మహేశ్వరి



విజయవాడ, ఫిబ్రవరి 28: సోషల్ మీడియా యుగంలో పౌరులు కొన్ని విషయాలను తమపై ఎందుకు రుద్దుతున్నారో అర్థం చేసుకోవడానికి "వివరణ హక్కు" అవసరాన్ని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జెకె మహేశ్వరి నొక్కి చెప్పారు. జవాబుదారీతనం మరియు పారదర్శకతను నిర్ధారించడానికి శాసన సభలు ఈ దిశలో పనిచేయాలని ఆయన అభిప్రాయపడ్డారు.

(మిగతా 6వ పేజిలో)

## ఫెయిత్ & ప్రేయర్ ప్రాక్టీస్

అభ్యాసం కూసువిద్య. చిన్ననాడే మన ఉపాధ్యాయులు మనకు నేర్పించిన పాఠం. పని ఏదైనా, విశ్వాసం ఏదైనా, చదువు ఏదైనా, అభ్యాసం లేనిది ఏదైనా గుడ్డితనాన్ని కలుగజేస్తుంది.

ఉపవాసం ఆరోగ్యకరం. దైవ ప్రార్థన ఆధ్యాత్మిక చింతనకు సోపానం. ఈ రెంటినీ కలిగిన ఏ ఆధ్యాత్మిక చింతన కలిగిన వారైనా సంవత్సర కాలంలో కొన్ని రోజులైన ఉపవాస ప్రార్థనలు పాటిస్తే వారికి ఆరోగ్యం, ఆశీర్వాదం, సాత్వికత వారి సొంతం.

క్రైస్తవులు ప్రతి సంవత్సరం లెంట్ కాలం అంటూ వారు చర్చిలలో నిర్వ

(మిగతా 7వ పేజిలో)

## "వందేమాతరం" గీతంలో కొత్త చరణాలు చేర్చడం సరికాదు

– ఎపిసియల్‌యఫ్ స్టేట్ ఛైర్మన్ ఆలివర్ రాయ్




కేంద్ర ప్రభుత్వం వందేమాతరం గీతంలో నూతనంగా చేర్చిన ఆరు చరణాలు ఆలపించాలని జి.వో. విడుదల చేయడాన్ని క్రైస్తవ సమాజం వ్యతిరేకిస్తుంది. వెంటనే దానిని ఉపసంహరించాలని ఆంధ్రప్రదేశ్ క్రిస్టియన్ లీడర్స్ ఫోరం స్టేట్ ఛైర్మన్ ఆలివర్ రాయ్ డిమాండ్ చేశారు. ఎపిసిఎల్ఎఫ్ ఆధ్వర్యంలో విజయవాడలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ, రవీంద్రనాథ్ ఠాగూర్ వందేమాతరం గీతంలో రెండు చరణాలు ఆలపించాలని ఆనాడే స్పష్టం చేశారు. కొత్తగా వందేమాతరంలో చేర్చిన చరణాలు అందరూ ఆలపించాలని ఒత్తిడి తీసుకు రాకూడదని ఎవరికి ఇష్టమైతే వారు ఆలపించవచ్చని, ఖచ్చితంగా అది నిబంధన కాదని గతంలో సుప్రీంకోర్టు వ్యాఖ్యానించిన సంగతిని గుర్తుచేశారు. దీనిపై క్రైస్తవ సంఘాలు అన్ని జిల్లాల నుండి కలెక్టర్లకు మెమోరాండం సమర్పించారు.

## యుద్ధం వద్దు

### ప్రపంచశాంతికై ప్రార్థనలు జరపాలి



పశ్చిమాసియా దేశాలలో యుద్ధం సమసిపోవాలని, అమెరికా, ఇరాక్, ఇజ్రాయేలు తదితర దేశాల్లో శాంతి సమాధానాలు, పరిఢవిల్లాలని, ప్రజలు సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. గల్ఫ్ దేశాలలో చిక్కుకుపోయిన తెలుగువారు క్షేమంగా ఉండాలని కోరుకుంటూ పాస్టర్ బొంతపురి రవిప్రకాష్ అధ్యక్షతన మంగళగిరిలో ప్రార్థనలు నిర్వహించారు.

# మతమార్పిడి నిరోధక బిల్లు చట్టాలను రద్దు చేయాలి



శ్రీ పి.ఎ.మెల్కిసెదెక్

అనకాపల్లి : క్రైస్తవ ప్రజాస్వామ్య ఉద్యమం (Christian Democratic Movement) ఆధ్వర్యంలో 16,17 ఫిబ్రవరి 2026 న "మతమార్పిడి నిరోధక చట్టాలు రాజ్యాంగబద్ధమా?" అనే అంశంపైన రెండు రోజుల సదస్సును నిర్వహించారు.

ఈ సదస్సుకు "క్రైస్తవ ప్రజాస్వామ్య ఉద్యమం" యొక్క వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ పి.ఎ.మెల్కిసెదెక్ అధ్యక్షత వహించారు; మొదటి రోజు సమావేశంలో వక్తలుగా, నన్నయ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జార్జివిక్టర్, కాకినాడ బాప్టిస్ట్ థియోలాజికల్ సెమినరీ ప్రిన్సిపల్ ప్రొ.డా.కె.రంజిత్ కుమార్, ఆల్ ఇండియా బహుజన మేధావుల వేదిక స్టేట్ కో ఆర్డినేటర్ ప్రొ. యన్.ఎ.డి. పాల్, విశాఖపట్నం నుండి క్యూ. యమ్.బి.చర్చ పాస్టర్ రెవ. స్టీవెన్ పీటర్, విజయవాడ నుండి స్వర్ణదీపిక సంపాదకులు శ్రీ బెల్లంకొండ శివాజీ రాజు, దళితహక్కుల పోరాట సమితి ఏ.పి. స్టేట్ ప్రెసిడెంట్ శ్రీ. జె.వి. ప్రభాకర్, ప్రొ.జి.వీర్రాజు, డా. విజయ చంద్ర, సి. పి. ఐ. స్టేట్ కౌన్సిల్ మెంబర్ శ్రీ కె.ఏసురత్నం మరియు సి.పి.ఐ.(యమ్) సెంట్రల్ కమిటీమెంబర్ శ్రీ కె. లోకనాధం పాల్గొన్నారు.

రెండవ రోజు సమావేశంలో ఒంగోలు నుండి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ శ్రీ శ్రీపతి ప్రకాశం, హైదరాబాదు నుండి

(మిగతా 2వ పేజిలో)



ప్రొఫెసర్ జార్జివిక్టర్

# మతమార్పిడి నిరోధక బిల్లు చట్టాలను రద్దు చేయాలి

సి.పి.ఐ.స్టేట్ కౌన్సిల్ మెంబర్ శ్రీ కె. ఏసురత్నం, వై.యస్.ఆర్.సి.పి అనకాపల్లి పట్టణ అధ్యక్షులు శ్రీ మందపాటి జానకి రామరాజు, ఆమ్ ఆద్మీ పార్టీ అనకాపల్లి కన్వీనర్ శ్రీ కొణతాల హరినాథ్ బాబు మరియు బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ బోను కృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనకాపల్లి మరియు విశాఖపట్టణం జిల్లాల నుండి మరియు ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాలకు చెందిన సి. డి. యమ్. కార్యకర్తలు ఈ సదస్సులో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రారంభోపన్యాసంలో అధ్యక్షులు శ్రీ పి.ఎ.మెల్కిసెదెక్–క్రైస్తవ ప్రజాస్వామ్య ఉద్యమం యొక్క ముఖ్య ఉద్దేశ్యాలను వివరించారు; పాస్టర్లు మరియు సువార్తికులు వారి పరిచర్యను జరిపే సందర్భంలో ఇతర మతాలను కించపరచే విధంగా మాట్లాడరాదని సూచించారు. దేశంలోని 12 రాష్ట్రాలలో అమలులో వున్న మతమార్పిడి నిరోధక చట్టాలు రాజ్యాంగానికి మరియు రాజ్యాంగ స్ఫూర్తికి పూర్తిగా విరుద్ధమని, ఈ చట్టాలు కేవలం పాస్టర్లను, సువార్తికులను–ఇబ్బందులకు గురిచేయ డానికి మాత్రమే ఏర్పాటు చేశారని తెలిపారు,

ప్రొఫెసర్ యన్.ఎ.డి.పాల్ మాట్లాడుతూ, క్రైస్తవులు మరియు ఇతర మైనారిటీల ఎడల ప్రభుత్వాలు వివక్ష చూపకూడదని వారికి రాజ్యాంగపరమైన రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. అన్నీ ధర్మాలకు అనుగుణంగా రాజ్యాంగాన్ని రచించారు. అందరికీ సమానత్వం వున్నది. భారత దేశం మీదికి అనేకమంది దండయాత్రలు చేశారు, దాని పరిణామంగా వారి మతాలు కూడా ప్రవేశించాయి; ఈ దాడుల ఫలితంగా ఆదివాసులను మరియు ద్రవిడులను దక్షిణ భారతానికి తరిమివేశారు, ఆర్యులు ఆధిపత్యం వహించారు, కాలక్రమంలో అందరూ కలిసిపోయారు. సంస్కృత భాష యొక్క మూలాలు పర్షియా వంటి విదేశీ భాషలలో వున్నాయి, కానీ ద్రావిడ భాషల యొక్క మూలాలు వేరుగా వున్నాయని, వాటి మూలాలు ఈ దేశంలోనివని గమనించాలి; నాటినుండి నేటివరకు ఆర్యులదాడులు అణగారిన వర్గాల వారిపైన కొనసాగుతూనే వున్నాయి. బ్రిటిష్ పాలకులు మతసామరస్యాన్ని పాటించారు, అలాగే స్వాతంత్ర్యానంతరం రాజ్యాంగాన్ని తయారుచేసే సందర్భంలో కూడా మత సామరస్యాన్ని పాటించారు. సతీసహగమనం అనే దూరాచారాన్ని రూపుమాపినది బ్రిటిష్ వారు మాత్రమే అని గమనించాలి; అనేక చిన్న చిన్న రాజ్యాలుగా వున్న ఈ ప్రాంతాన్ని ఒక దేశంగా చేసింది కూడా బ్రిటిష్ వారే. భారత దేశం ఒకే రాష్ట్రాల సమాఖ్య (A Union of States) అనే వాస్తవాన్ని అందరూ గుర్తించాలి. "మతమార్పిడి నిరోధక చట్టాల" ద్వారా ఈ దేశాన్ని హిందూ మత దేశంగా మార్చాలని, దళితుల్ని బలవంతంగా హిందువులుగా మార్చాలని ఆర్. యస్. యస్. వంటి సంస్థలు మరియు బి. జె. పి. ప్రభుత్వాలు ప్రయత్నం చేస్తున్నాయని, ప్రజాస్వామ్య వాదులంతా ఈ పన్నాగాలను తిప్పి కొట్టాలని పిలుపు నిచ్చారు.

ప్రొ.డా. కె. రంజిత్ కుమార్ మత మార్పిడుల గురించి మాట్లాడుతూ–మతము ఒక కొవ్వొత్తి వంటిది. అది ఒకరికి ధైర్యాన్ని వెలిగిస్తుంది. లేదా ఒకరి ఇష్టాన్ని (విశ్వాసాన్ని) కాల్చివేస్తుందని భారత దేశంలో లౌకికవాదాన్ని కాపాడ వలసిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. బైబిలు ప్రకారంగా విశ్వాసాన్ని మార్చుకోవడం అంటే చెడుమార్గం నుండి పశ్చాత్తాపం చెంది మంచి మార్గంలోనికి మారడమే; ఇందులో ఆత్మీయ (spiritual),



ఆర్థిక (economic), సామాజిక (social), బంధువుల ప్రభావం అనే అంశాలు కూడా ఇమిడి వున్నాయని తెలిపారు. మతమార్పిడులు భారత దేశంలోని అంటరాని జాతులు మరియు అణగారిన వర్గాలకు చర్చ్ లోపలికి ప్రవేశించే అవకాశాన్ని కలిగిం చాయని, తద్వారా వారికి ఒక గుర్తింపు వచ్చింది; క్రైస్తవ సంఘము ద్వారా జరిగిన విద్యాబోధన వారియొక్క సామాజిక, ఆర్థిక స్థితిగతులను పూర్తిగా మార్చి వేసిందని వక్కాణించారు.

ప్రొఫెసర్ జార్జ్ విక్టర్–హిందూ అనే పదం సింధు అనే పదం నుండి పుట్టి



నన్నయ్య యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్, ఆచార్య జార్జి విక్టర్ గారి చేతులమీదుగా స్వర్ణదీపిక ఫిబ్రవరి ఎడిషన్ ఆవిష్కరణ

నది, బ్రాహ్మణులు వేదాలను తమ అభీష్టానికి అనుగుణంగా వ్రాసుకొన్నారు. భారతీయులుగా, క్రైస్తవులుగా విభజన సిద్ధాంతాన్ని మనం వ్యతిరేకించాలి. బ్రిటిష్ క్రౌన్ పరిపాలనలోనే రోడ్లు, రైలు మార్గాలు వేయబడినాయి, విద్య మరియు వైద్యం వంటి వ్యవస్థలు భారత దేశంలో ఏర్పడినాయి, యూనివర్సిటీలను కూడా బ్రిటిష్ వారే స్థాపించారు.

బ్రిటిష్ వారి పరిపాలనలో బ్రిటిష్ పౌరులు ఎవరూ కూడా క్రైస్తవ మత ప్రచారాన్ని నిర్వహించకూడదని శాసనం చేశారు. వాస్తవానికి బ్రిటిష్ వారు పరిపాలించిన భూభాగాలు వేరు, భారత దేశంలోని రాజులు పాలించిన భూభాగాలు వేరు. అనేక ఇతర దేశాలనుండి భారత దేశానికి వచ్చిన మిషనరీలు మాత్రమే క్రైస్తవ మతాన్ని ప్రచారం చేశారు, తద్వారా అనేక మంది దళితులు మరియు ఆదివాసీలు ఈ మతాన్ని తమ స్వంత మతంగా స్వీకరించారు. కాబట్టి మతమార్పిడి నిరోధక చట్టాల ద్వారా దళితులకు మరియు ఆదివాసీలకు జరుగుతున్న అన్యాయాన్ని మనమంతా ముక్త కంఠంతో ప్రశ్నించాలి.

ప్రొఫెసర్ జి. వీర్రాజు క్రైస్తవ బోధకులు ఎవరినీ బలవంతంగా మత మార్పిడి చేసిన దాఖలాలు లేవు; దళితులు మరియు షెడ్యూల్డ్ తెగల వారికి ఒక మతం అంటూ లేదు, అసలు వారు హిందూ మతస్తులు కారు, కాబట్టి వారికి నచ్చిన దైవాన్ని ఆరాధించే హక్కు వారికి రాజ్యాంగం కల్పించినది. అందుచేత మతమార్పిడి పేరుతో దేశవ్యాప్తంగా జరుగుతున్న దాడులను ఈ సభ తీవ్రంగా ఖండిస్తుంది.

డా. యమ్. విజయ చంద్ర–కాంగ్రెస్ పార్టీ రీసెర్చ్ విభాగం కార్యదర్శి ఈ సెమినార్లో పాల్గొని తన అభిప్రాయం వెలిబుచ్చారు. RSS దేశంలో లక్షలాదిగా విద్యా సంస్థలను నడుపుతూ70 సంవత్సరాల్లో సుమారు మూడు తరాల విద్యార్థులకు తప్పుడు సిద్ధాంతాన్ని మెదళ్ళలోకి ఎక్కించింది అని అన్నారు. హిందువులు ప్రమాదంలో ఉన్నారు అంటూ మొదలయ్యే వారి బ్రెయిన్ వాష్ కాంగ్రెస్ భారత సంస్కృతిక గొప్పదనాన్ని నిర్లక్ష్యం చేసిందని భోదించడంతో ముగుస్తుందని. ఆ మత్తు దేశంలో మత మౌఢ్యానికి కారణమని అయన అన్నారు. క్రైస్తవ్యం మతం కాదని ప్రేమ మార్గమని, క్రైస్తవ్యం హిందూమతాన్ని, భారతీయ సంస్కృతిని ప్రేమించాలని అయన అన్నారు. భారత దేశ చరిత్రలో క్రైస్తవ నాయకులు మతాలకు అతీతంగా విద్యా వైద్య సేవలు అందించారని వారి అడుగుజాడల్లో నేటి నాయకులు విద్యా వైద్య రంగాల్లో సేవలు అందించాలని అయన పిలుపునిచ్చారు. ప్రేమ సిద్ధాంతాన్ని గుండెలనిండా నింపుకుని మిషన్లలా పనిచేయాలని అయన అన్నారు. అంబేద్కర్ అభిప్రాయం ప్రకారం ప్రజాస్వామ్యం కేవలం ఓటు వేయడం లేదా ప్రభుత్వం ఏర్పరచడం మాత్రమే కాదు. ఆయన మాటల్లో, ప్రజాస్వామ్యం అంటే సామాజిక సంబంధాల విధానం (mode of associated living) – అంటే మనుషులు సమానత్వం, సోదర భావంతో కలిసి జీవించే విధానం అని అయన గుర్తు చేశారు.

రెండవ రోజు సమావేశంలో సి. పి. ఐ. స్టేట్ కౌన్సిల్ మెంబర్ శ్రీ కె. ఏసురత్నం– ప్రతి పాస్టర్ కూడా రాజ్యాంగాన్ని చదవాలి. ఆర్టికల్ 15 ప్రకారం మత వివక్ష వుండకూడదు, ఆర్టికల్ 14 ప్రాథమిక హక్కులను కల్పిస్తుంది, 29 మైనారిటీల హక్కులను కాపాడాలని మరియు ఇతర మతాలను కించపరచ కూడదని చెబుతాయి. క్రైస్తవ బోధకులు వారి మత సిద్ధాంతాలను మాత్రమే ప్రచారం చేయాలి, ఇతరులను అవమానించకూడదని హితవు పలికారు.

శ్రీ మందపాటి జానకి రామరాజు, వై. యస్. ఆర్. సి. పి. అనకాపల్లి పట్టణ అధ్యక్షుడు–క్రైస్తవుల సమస్యల విషయంలో తమ పార్టీ ఎంతో ప్రాధాన్యతనిస్తుందని, వారు స్థానికంగా చర్చ్‌ల నిర్మాణానికి ఎంతగానో సహకరిం చామని చెప్పారు. మనం అన్నీ మతాలను గౌరవిస్తాము కాబట్టి విదేశీయులు కూడా మనల్ని గౌరవిస్తారు. గత 15 సం.లుగా బి.జె.పి. ప్రభుత్వం మెజారిటీ మత పాలనను చేయాలని ప్రయత్నం చేస్తున్నారు, వై.యస్.ఆర్.సి.పి మైనారిటీల హక్కులను కాపాడుతుంది, మత మార్పిడి నిరోధక బిల్లును పూర్తిగా వ్యతిరేకిస్తుంది.

శ్రీ కొణతాల హరినాథ్‌బాబు, కన్వీనర్, ఆమ్ ఆద్మీ పార్టీ–క్రైస్తవులు సమాజంలో అందరి యెడల సోదర భావాన్ని కలిగి వుంటారు, వారిపట్ల ద్వేషాన్ని ఎవరు చూపరాదని వారి హక్కుల విషయంలో తమ పార్టీ పూర్తిగా సహకారం అందిస్తుందని తెలిపారు. కేవలం సంపన్న వర్గాల వారు మాత్రమే డబ్బు ఖర్చు చేసి చట్ట సభలకు వెళ్తున్నారు, ఓటర్లు ఆలోచించి సరైన వ్యక్తులకు ఓటు వేయాలి, ప్రజల అవసరాలు తీర్చే వారినే గెలిపించాలి, అన్నీ వర్గాల ప్రజలు సమైక్యంగా రాజ్యాంగ హక్కులను అనుభవించాలి.

శ్రీ బోను కృష్ణ, బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి–తమ పార్టీ మొదటి నుండి దళితులు మరియు దళిత క్రైస్తవుల కొరకు పని చేస్తుందని, సామాజిక న్యాయానికి తమ పార్టీ కట్టుబడి వుందని తెలిపారు; క్రైస్తవులు బైబిలుతో పాటు రాజ్యాంగాన్ని కూడా చదవాలి, సమాజాన్ని అర్థం చేసుకోవాలి; ప్రస్తుతం కేంద్రంలో మోడి ఏది చెప్తే అదే నడుస్తుంది, క్రింది వర్గాల మీద దాడులు జరుగుతుంటే ఎవరూ మాట్లాడడం లేదు; మతమార్పిడి నిరోధక చట్టాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని కోరారు.

శ్రీ శ్రీపతి ప్రకాశం, ఏ. పి. కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్, ఒంగోలు–దేశ స్వాతంత్ర్యం నాటి నుండి కాంగ్రెస్ పార్టీ మైనారిటీల యెడల మరి ముఖ్యంగా క్రైస్తవుల యెడల ఎంతో సానుకూలంగా వుందని తెలిపారు. మతమార్పిడి నిరోధక చట్టాలు అమలులో వున్న 12 రాష్ట్రాలు కూడా బి. జె. పి. పాలిత రాష్ట్రాలు; మత ప్రచారాన్ని చేసుకొనే హక్కు (Freedom of Propagation) ఆర్టికల్ 25 ద్వారా కల్పించబడినది, క్రైస్తవ బోధకులను అరెస్టు చేయడం రాజ్యాంగ విరుద్ధం. బైబిలుకి భారత రాజ్యాంగానికి చాలా దగ్గర సంబంధం వున్నది; ఆర్టికల్ 226 మరియు 32 ద్వారా హైకోర్టు మరియు సుప్రీం కోర్టులలో ప్రభుత్వానికి విరుద్ధంగా కేసులు వేయవచ్చును, కానీ అంత ఖర్చు పెట్టి ఎంతమంది వ్యక్తిగతంగా కోర్టులకు వెళ్లగలరు? ఇలాంటి మత మార్పిడి నిరోధక చట్టాల ద్వారా అనేక మంది పాస్టర్లు జైళ్లలోనే మగ్గిపోతున్నారు. ఈ సదస్సు ద్వారా మనమంతా ముక్త కంఠంతో ఈ చట్టాలను వ్యతిరేకిద్దాము, కాంగ్రెస్ పార్టీ ఈ చట్టాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని చెప్పారు.

రెవ. వై. శామ్సన్, వైస్ ప్రెసిడెంట్, కోనసీమ జిల్లా నుండి రెవ. జాన్ విక్టర్ నందా మరియు ఐజాక్ ఇ. కుసుమ, హైదరాబాదునుండి శ్రీమతి రూత్ భారతి, గాజువాక కన్వీనర్ కె. ప్రసాద్, పాడేరు జిల్లా కోఆర్డినేటర్ టి. స్టీఫెన్, అనకాపల్లి జిల్లా కన్వీనర్ కె. యఫ్. సుధాకర్, సుధాకర్, జి. శేషు కుమార్, జిల్లా కోఆర్డినేటర్, యమ్. చంద్రశేఖర్, జోనల్ ఎంప్లాయీస్ కోఆర్డినేటర్, ఏ. జె. మోహన్ దాస్, పాట్రన్, ఎస్. హెచ్. ఆర్. జాన్సన్, టౌన్ కన్వీనర్, పి. తిమోతి, అడ్వైజర్, టి. బెనర్జీ కుమార్, జిల్లా జాయింట్ కన్వీనర్, యన్. బ్రహ్మానందం, కోఆర్డినేటర్, వై. స్టీఫెన్ ఆనంద్, జోనల్ యూత్ కోఆర్డినేటర్, జి. విజయ్ డానియేల్ జిల్లా యూత్ కోఆర్డినేటర్, బి. యోహాను జిల్లా అడ్వైజర్, వి. ఏసురాజు, జాయింట్ కన్వీనర్, కె. సన్నీ జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.



-:: హెల్మెట్ శతకం ::-

కర్షకునకు హలము,
కవులకైన కలము
సహజ భూషణాలు,
ఇహము నందు
తలకు భూషణంగ
తలచుమా హెల్మెట్టు
హెల్లు మెట్టు
మేలు నెన్న తరమె!

కె. జోసఫ్, తెలుగు అధ్యాపకులు
ఆంధ్ర లొయోల కళాశాల, విజయవాడ

స్వర్ణదీపిక
జాతీయవాద, లౌకిక, ప్రజాస్వామ్య, రాజకీయ చైతన్య పత్రిక
RNI No. 52996/95 05-03-2026



# దేశభక్తి వివాద రహితం

**మ**న దేశ ప్రధానమంత్రి అంతర్జాతీయ స్థిరత్వానికి భారత్ ఇజ్రాయేల్ బంధాన్ని బలోపేతం చేయడం ప్రపంచ శాంతికి కలిసి పనిచేయటం హర్షణీయం. "Israel is Father Land, India is Mother Land" అని గొప్ప స్టేట్‌మెంట్ ఇజ్రాయేల్ పార్లమెంటు సభలో సభ్యుల హర్షధ్వానాల మధ్య ఎలుగెత్తి చాటడం మనకెంతో గర్వకారణం.... ఇదే తరుణంలో ఒకవైపు యూదులతో జతకడుతూ.. ఇజ్రాయేల్‌తో చెట్టాపట్టాలేస్తూ ఉగ్రవాదాన్ని అణచివేస్తూ.. భారత్‌లోని క్రైస్తవులను ఎందుకు దూరం చేసుకుంటున్నారు మోదీ? యేసుక్రీస్తు యూదుడే. యూదులలో కొందరు ప్రవక్తగాను, మరికొందరు దేవుని కుమారుని గాను ఇంకొందరు ఆయనే దేవుడని విశ్వసిస్తారు. యూదుడైన యేసుక్రీస్తును భారతీయులలో కూడా దేవుడని ఆరాధించేవారూ ఉన్నారు.

ఈ పరిస్థితిలో మనదేశంలో క్రైస్తవులపై ఉక్కుపాదం మోపి మత ఉగ్రవాదంతో దాడులు చేస్తున్నవారిని మోడీ ప్రభుత్వం ఎందుకు ఉపేక్షిస్తుంది? బలవంతంగా మెజారిటీ మత సంప్రదాయాలను ప్రజలపై రుద్దుతుంది? ఎవరి విశ్వాసాలు వారు పాటించే క్రమాన్ని ఎందుకు తూట్లు పొడుస్తుంది?

ముఖ్యంగా ఈ గడ్డపై పుట్టిన ప్రతి ఒక్కరూ దేశభక్తిని చాటుకుంటారు. కొందరికి లేదని చెప్పడం అర్ధరహితం. దేశ ప్రతిజ్ఞలో ఉన్న భావజాలాన్ని కాలరాస్తూ భారతీయుల మధ్య సామరస్యతను దెబ్బతీస్తున్నారు. ఇది దేశానికి ప్రమాదకర ధోరణి. వందేమాతర గేయాన్ని వివాదం చేసి ప్రజల మతిమార్పిడిని, మతమార్పిడి చేస్తున్న వారిని అదుపులో పెట్టవలసిన బాధ్యత చట్టానిది. విభిన్న మతాల సమాహారం భారతదేశం. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా మన దేశం అలరారుతోంది. దీన్ని ఎవరు పాడు చేయాలన్నా అటువంటి వారిని చట్టపరిధిలోకి తీసుకోవాలి. ప్రజాస్వామ్య వ్యతిరేక సంస్థలను నిషేధించి దేశాన్ని కాపాడాలి.

ఇటీవల కేంద్ర హోమ్ అఫైర్స్ మంత్రిత్వ శాఖ వారు జనవరి 27, 2026న జారీ చేసిన ఒక ఆదేశం రాజ్యాంగంలోని ఆర్టికల్ 25ని కాలరాస్తున్నట్లు స్పష్టం చేస్తుంది. 1956 ప్రోటోకాల్‌ను తిరిగి ఇప్పుడు ప్రతిపాదించడం వెనుక కొందరు మతఛాందసుల తీవ్రవాదంగా కనబడుతుంది. వందేమాతర గీతం యధాతథంగా పాడటం అందరికీ అన్ని విశ్వాసాల వారికి ఆమోదయోగ్యమే. దీనిని పూర్తిగా పాడటానికి అభ్యంతరం చెబితే అది కూడా మతఛాందసం అవుతుంది. బకించంద్ర చటర్జీ గారు రాసిన దుర్గ, లక్ష్మీ, సరస్వతుల ఆరాధన కీర్తనలోని అన్ని చరణాలను అన్ని విశ్వాసుల వారు పాడాలని బలవంతం చేస్తే అది అగ్ర ఉగ్ర మత చాందసం అవుతుంది. చట్టాన్ని సైతం వారి చేతుల్లోకి తీసుకునేంత కుట్ర దాగుందని భావించాల్సి వస్తుంది. దేశభక్తి వివాదారహితంగా ఉండాలి.

మొదటి నుండి పాడే చరణాలే తప్పకుండా పాడాలి. దేశభక్తిని చాటాలి. అన్ని మత విశ్వాసాలను భారతీయుడు గౌరవించాలి. ఎవరి విశ్వాసానికి ఎవరు అడ్డు కాకూడదు. అడ్డ విభూది వారిని నిలువు విభూది పెట్టమని, నిలువు విభూది పెట్టే వారిని అడ్డ విభూది పెట్టమని ఎలా బలవంతం చేయమో అదే విధంగా క్రైస్తవులు లేదా ముస్లింల విశ్వాసాలను గౌరవించాలి. వారి మత విశ్వాసాలలో విగ్రహారాధన లేదు. విగ్రహ పూజ చేయకూడదు. ఇది బైబిల్ విశ్వాస ప్రమాణం. భారతీయుడు ఏ విశ్వాసంలో ఉన్నా, దేశ సంస్కృతి దాటిపోకుండా భిన్నత్వంలోని ఏకత్వాన్ని కాపాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా చట్టానికి లోబడి భారతీయుడు ఎప్పుడు ఉంటాడు.

కాబట్టి బలవంతపు "మతి" మార్పిడి లేదా "మత" మార్పిడి చేయకుండా మెజారిటీ మతాలవారు మైనారిటీ మతాల వారి అభిప్రాయాలను గౌరవించాలి. ఒకవేళ వందేమాతర గేయంలో చివరి వచనాలు పాడాలనుకున్న వారికి అది వారి ఇష్టం మీద ఆధారపడి ఉంటుంది. కాదన్నవారికి అంతే రీతిగా పాడకపోవటం కూడా స్వేచ్ఛ ఉంది. దేశభక్తిని వివాదం చేయవద్దు. దేశభక్తి గేయాలు ఎప్పటికీ రోమాంచితాలే.

వారివారి మతవిశ్వాసాల మేరకు ప్రపంచశాంతిని కాంక్షిస్తూ భారతీయులందరు ప్రార్థించాలని కోరుతూ...

బెల్లంకొండ శివాజిరాజు, ఎడిటర్, స్వర్ణదీపిక,

# భారత్, ఇజ్రాయేల్ బంధం ఇప్పటిది కాదు...



ఇజ్రాయేల్ ప్రధాని నెతన్యాహు ఆత్మీయ ఆలింగనం

**మే**ము ఉగ్రవాదం నుండి ఎన్నో సమస్యలు ఎదుర్కొని నిలబడ్డాం. ప్రపంచ దేశ సమాజాలను, అస్థిరపరచడం, అభివృద్ధిని అడ్డుకోవడం, విశ్వాసాలను దెబ్బ తీయడం వంటి ఉగ్రవాద చర్యలను ఎవరైనా ఖండించి తీరవాల్సిందే. దీనిని అంతమొందించేందుకు ప్రపంచ దేశాలు సమన్వయంతో కృషి చేయాలని మోదీ ఇజ్రాయేల్ చట్టసభలో ప్రసంగించారు.

ఉగ్రవాదంపై సహనం లేని, రాజీ లేని విధానాన్ని కలిగి ఉన్నాం. ఇందులో ఎటువంటి ద్వంద్వ ప్రమాణాలు లేవు. శాంతి స్థిరత్వం కోసం ఇజ్రాయేల్‌తో భారత్ ఎప్పుడూ కలిసి ఉంటుందని మోడీ అన్నారు. పశ్చిమాసియాలో మారుతున్న పరిస్థితుల గురించి కొన్నేళ్ల క్రిందట ఆయా దేశాలతో అబ్రహం ఒప్పందాలపై ఇజ్రాయేల్ సంతకం చేయడం గురించి మోడీ ప్రస్తావించారు. దీర్ఘకాలం సంక్షేమ పరిస్థితులతో అట్టుడికిన దేశాలకు అబ్రహం ఒప్పందాలు కొత్త ఆశాకిరణంగా నిలిచాయి. ముందున్న దారి మరింత సవాళ్లతో కూడుకున్నది. అయినప్పటికీ ఆశతో ముందుకు వెళ్లడం ముఖ్యం అని పేర్కొన్నారు.

ఇజ్రాయేల్ భారత దేశ సంబంధాలు ఇప్పటివి కావు. భారత్ ఇజ్రాయేల్




మోదీకి స్వాగతం పలుకుతున్న నెతన్యాహు దంపతులు

సంబంధ భాంధవ్యాలు ఇప్పటికావు అన్నారు మోడీ. భారత్ ఇజ్రాయేల్ మధ్య




బలమైన భాగస్వామ్యం ఇరుదేశాల ప్రయోజనాలకే కాకుండా అంతర్జాతీయ స్థిరత్వానికి కీలకం ఇజ్రాయేల్ ప్రదర్శిస్తున్న తెగువ, సాధిస్తున్న విజయాలను భారత్‌లో అనేక మంది కొనియాడుతున్నారు. ఇరుదేశాల మధ్య రక్షణ భాగస్వామ్యానికి చాలా ప్రాధాన్యత ఉంది. ప్రపంచంలో కెల్లా మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ త్వరలోనే అవతరిస్తుంది. భారత ప్రధాని ఇజ్రాయిల్ పార్లమెంటులో ప్రసంగించడం ఇదే తొలిసారి.

# ప్రపంచానికి గాంధీ మార్గమే దిక్కు



**నే**టి ప్రపంచం ఏమూల చూసినా సంక్షుభితమే. దేశాలమధ్య పరస్పర హననం,యుద్ధోన్మాదం, అంతర్గత సంక్షోభాలతో అట్టుడికి పోతున్నాయి. ఆర్థికం తదితర సమస్యల కన్నా మతాల పిచ్చిలో కొట్టు మిట్టాడుతున్నాయి. వీటన్నిటికీ పరిష్కారం గాంధీమార్గమే శరణ్యం. గాంధీ మహాత్ముడి ఆలోచనల లోని స్ఫూర్తిని అర్థంచేసుకుని మన ప్రవర్తన మార్చుకుని తద్వారా ప్రపంచపు నడత మార్చే దిశలో అడుగులు వేయడమే గాంధీ మార్గం. ఆయన సత్యాగ్రహం, అహింసా ఆయుధాలు ప్రపంచాన్నే గెలిచాయి. ఆయుధాలకన్నా అహింసాపోరాటానికి 11రెట్లు శక్తి ఎక్కువ. గతశతాబ్ది కాలంలో జరిగిన సాయుధ పోరాటాల్లో 27శాతం, అహింసా పోరాటాలు 51శాతం విజయాన్ని సాధించాయి. ఇది ప్రపంచ వ్యాప్తంగా పలు విశ్వవిద్యాలయాల పరిశోధనలు తేల్చాయి. ప్రపంచం నానాటికి ఎదుర్కొంటున్న సమస్యలు, ఘర్షణలకు పరిష్కారం గాంధీమార్గమే దిక్కని మేధావులు సూచిస్తున్నారు.ఆయన ఆలోచనలకు,విశ్లేషణలకు ఆదరణ రోజురోజుకూ పెరుగుతున్నాయి.అందుకే 2007లోనే ఐక్యరాజ్యసమితి గాంధీ జయంతిని ప్రపంచ అహింసా దినోత్సవంగా ప్రకటించింది. మేధావులు గాంధీ మార్గమే ప్రపంచానికి శరణ్యమని ఉత్తినే ప్రకటించలేదు. దీనిపై చర్చించారు, తర్కించారు, విశ్లేషించారు చివరకు దానిలోని గొప్పతనం గుర్తించారు. గాంధీ మార్గమే ప్రపంచానికి సిసలైన సిద్ధాంతమని ఆకాశవాణి మాజీ డైరెక్టర్, సామాజిక, సైన్స్, సాహిత్య విశ్లేషకులు నాగసూరి వేణుగోపాల్ రచన "అసలైన విప్లవవాది సిసలైన సిద్ధాంతకర్త గాంధీజీ" పరిశోధనా గ్రంథ రచనలో సిద్ధాంతపరంగా విశ్లేషించారు.

గాంధీ సత్యాగ్రహ ఉద్యమమైనా, బ్రహ్మ చర్య దీక్ష అయినా ఆయన చెప్పిందే చేసారు. యుగాల తరబడి ప్రపంచం హింసలో నలిగిపోయి అలసిపోయిందని తెలుసుకున్నారు. హింసకు పరిష్కారం మన చేతుల్లోనే ఉందని, అవి సత్యం, అహింసా అనే ఆయుధాలని గుర్తించారు. కాని అవి హిమాలయాలంత పురాతనమైనవని చెప్పడం ఆయన సంస్కారం. వాటి అవసరాన్ని 1906లోనే దక్షిణాఫ్రికాలో ఆచరించి ప్రపంచానికి చాటారు. గాంధీ మార్గాన్ని రాంమనోహార్ లోహియా చెప్పిన విశ్లేషణ పురాణ పరంగా అత్యంత స్పష్టంగా ఉంది. రావణుని దుష్ట పన్నాగాలకు సీతమ్మ రాజీ పడక మౌన పోరాటం చేసింది. తండ్రి హిరణ్యక శిపుడు ప్రహ్లాదుడిని ఎంత పీడించినా బాలుడైనా సహనంతో, చిరునవ్వుతో విజయం సాధించాడు. భారతీయ పురాణ తత్వంలోనే పరిష్కార మార్గాలున్నాయని తెలపడం విశేషం. ఇవేకాక కొన్ని విషయాల్లో మూర్ఖత్వంగా ఘర్షించినప్పుడు భార్య కస్తూరిబా అహింసాయుతంగా వ్యతిరేకించిన విధానం కూడా గాంధీ స్ఫూర్తిగా తీసుకున్నారు. ప్రపంచ మేధావుల సైద్ధాంతిక భావనలతో పాటు భారతీయ ఆలోచనల ఔన్నత్యాన్ని గాంధీ అవగతం చేసుకుని కొత్త మార్గం, పోరాటం విధానం రూపకల్పన చేసారు.

గాంధీ అనుసరించి ఆచరించిన విధానాలను తెలుసుకుందాం. వ్యక్తిత్వం అనేది "జ్ఞానం" ద్వారా వస్తుంది. ఈ అంశం పాతది అయినా గాంధీ దాన్నే వక్కాణించారు. అది ఏ మతగ్రంథం, ధర్మ సూత్రాలు వల్లెవేసినా అర్ధమవుతుందన్నారు. కాని నేడు అదే కొరవడడం ఆందోళన కలిగించే అంశంగా గాంధీ పేర్కొనడం విశేషం.

మతం గురించి గాంధీ చెబుతూ అభిమతం, మతం ఒకటే అయితే ద్వేషం, విభేదాలుండవన్నారు. ధర్మ శాస్త్రాలు చెప్పే విషయాలు వదిలి ఆచారాలు పట్టుకుని వ్రేలాడితే అనర్థాలు సంభవిస్తాయన్నారు. ఎవరికి వారు "మతధర్మాలు" పాటిస్తూ త్యాగనిరతి, సత్ ప్రవర్తన నేర్చుకుంటే అంతా సంతోషమే నన్నారు.

చివరకు అత్యంత కీలకమైన అంశం రాజకీయాల గురించి గాంధీ ప్రస్తావించారు."విలువల"తో కూడిన రాజకీయాలు సర్వ అనర్థాలనూ పరిహరించగలవన్నారు. రాజకీయాలు కలుషితమైతే సమాజం తోపాటు ప్రపంచం భ్రష్టుపడుతుందన్నారు. ఈ ఏడు నియమాలనూ దశాబ్దాలపాటు గాంధీ పరిరక్షించి ప్రభోదించారు. వీటినే సెవెన్ సిన్స్ అంటారు.గాంధీ సూచించిన నియమాలను ప్రముఖ రచయితలు టైలర్, ఏక్ నాథ్ ఈశ్వరన్, స్టీఫెన్ కోవీ తమ గంధ్రాలలో కూలంకషంగా విశ్లేషించడం గమనార్హం. నేటి సమాజ దుస్థితికి కారణం గాంధీ చెప్పిన నియమాలను పాటించకపోవడమే. రాజకీయాలతో సహా అన్ని రంగాలు ప్రక్షాళన అయి వ్యక్తులు మహోన్నతంగా ఉండాలని గాంధీ ఆకాంక్షించారు. కాని భారత్ దేశంలో అందుకు భిన్నంగా మారింది. మతాల మధ్య ఘర్షణలకు, నిర్మూలనలకు ఆయన అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు. కాని దేశంలోని మేజార్టీ మతస్థులు సహనంగా ఉండాలని పదేపదే చెప్పారు. చివరకు మత పరమైన ధోరణి వల్లే గాంధీ హత్యకు గురైనారు. ఏదిఏమైనా కాలం, ప్రాంతం, వాదాలతో పరిమితులు ఎరుగని సార్వత్రిక ఆలోచనల సమాహారమే గాంధీ సిద్ధాంతం. అదే గాంధీ మార్గం.



యం.వి.రామారావు

# జగన్ మతం కేంద్రంగా మారిన ఎపి పాలిటిక్స్!?

## అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో "బైబిల్" "క్రిస్టియానిటీ" అంటూ గొంతు మార్చిన నాయుడు

(ఇజ్రాయేల్ భూమి తండ్రి అయితే, భారత్ భూమి తల్లి అని మనదేశ ప్రధాని మోది యాధృచ్ఛికంగా అన్న మాటల వెనుక ఆంతర్యాన్ని కూడా పరిశీలిద్ధాం.)*"గర్భాలయము ముందు కుడిపార్శ్వమున అయిదు, ఎడమ కుడిపార్శ్వమున అయిదు, పది బంగారపు దీపస్తంభములు, బంగారు పుష్పములు, ప్రమిదలు, మేలిమి బంగారు పాత్రలు, ధూప కలశములు, అంతర్ మందిరమైన అతి పరిశుద్ధ స్థలము, ఆలయపు తలుపులకు బంగారు బందులను రాజు చేయించెను. సొలోమోను రాజు యెహోవా దేవుని మందిరమునకు చేసిన పని అలా సమాప్తమాయెను".*

*పై పంక్తులు ప్రపంచ క్రైస్తవుల పవిత్ర గ్రంథం అయిన బైబిల్‌లోనివి అంటే కొందరికి ఆశ్చర్యం కలగవచ్చు కానీ నిజమది అవి బైబిల్ ఓల్డ్ టెస్టమెంట్‌లోని మొదటి రాజులు గ్రంథం ఏడవ అధ్యాయం **49-51** మధ్య వచనాలు లోనివి మనం చూసే ప్రాచీన దేవాలయ నిర్మాణ కౌశల్యం టెంపుల్ ఆర్కిటెక్చర్ యావత్తు ఇందులోనికి నిక్షిప్తమై ఉంది క్రీస్తుపూర్వం **550**లో ప్రవక్త జెర్మియా నాయకత్వంలోని బృందం ఈ అధ్యాయాన్ని సంకలన పర్చారని బైబిల్ పండితులు అంటారు.*

### ఇప్పుడీ చర్చ ఎందుకు?

**2026 ఫిబ్రవరి ఏపీ అసెంబ్లీ సమావేశాలు. సీఎం చంద్రబాబు నాయుడు నేరుగా బైబిల్ గురించి మాట్లాడారు. రాజకీయ కారణాలతో మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి మతాన్ని లక్ష్యంగా చేసుకున్నారు.**




**సో**నియాది, వైయస్ కుటుంబానిది ఒకే రకమైన 'క్రైస్తవ్యం' కాదు అవి వేర్వేరు. వైయస్ 'క్రైస్తవ్యం' భారతీయమైతే, సోనియా క్రైస్తవ్యానికి ఆసియా మూలాలు లేవు.

ఇండియాలో బైబిల్ లేదా క్రిస్టియానిటీ అంటే అది విదేశాల నుంచి యూరోపియన్లు ఇక్కడికి బట్వాడా చేసిన విశ్వాసం అనే అపోహ క్రైస్తవేతరులుకే కాదు, కొందరు క్రైస్తవులకు కూడా ఉంది. అయితే కనీసం ఆంధ్రప్రదేశ్లో అయినా ఆ అపోహను సరిచేసుకోవలసిన సమయం వచ్చింది. ఎందుకంటే 2026 ఫిబ్రవరిలో ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేరుగా బైబిల్ క్రిస్టియానిటీ గురించి మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి వైసీపీ నాయకుడు జగన్మోహన్ రెడ్డి క్రిస్టియన్ కావడంతో, తన రాజకీయ కారణాలతో ఆయన ఈ పని చేశారు.

అయితే ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ 200 ఏళ్లపాటు బ్రిటిష్ పాలనలో ఉన్న కారణంగా ఇక్కడ కొందరు క్రిస్టియానిటీ అవలంబించారు అనేది కేవలం పాక్షిక దృష్టి మాత్రమే. 20 ఏళ్ల క్రితం ఢిల్లీలో సోనియా గాంధీ కుటుంబం చుట్టూ తిరిగిన మతవివాద పాలిటిక్స్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏపీలో తన ప్రత్యర్థి రాజకీయ కుటుంబాలకు తిరిగి అప్లై చేస్తున్నారు. అయినా భారతీయ రాజకీయాల్లో 1991 తర్వాత నాయకుల విశ్వాసం కంటే వారి మతం చుట్టూ చర్చ జరగటం కొందరికి ప్రయోజనకరమైన అంశం అయింది.

నిజానికి ఇప్పటి భాషలో దాన్ని చెప్పాలంటే మతం కనిపించే హార్డ్‌వేర్ అయితే విశ్వాసం కనిపించని సాఫ్ట్‌వేర్. ఇది ఎంత కీలకమయింది అంటే 2004 జనరల్ ఎలక్షన్స్ ముందునాటి కాంగ్రెస్ ప్రెసిడెంట్ సోనియా గాంధీ క్రిస్టియన్ అని ఆమె విశ్వాసం చుట్టూ నేరుగా

**ఇది కొత్త వ్యూహం కాదు**

**1999లో కూడా ఇలానే జరిగింది. సోనియా గాంధీ క్యాథలిక్ విశ్వాసాన్ని పీ.ఏ. సంగ్మా తీవ్రంగా ప్రశ్నించారు. 2004 ఎన్నికల ముందు ఆమె మతం ఒక పెద్ద చర్చనీయాంశం అయింది.**




విమర్శలదాడి జరిగింది. చిత్రం ఏమంటే ప్రతిపక్షమే కాకుండా కాంగ్రెస్‌లో ఒక గ్రూప్ కూడా ఆ పని చేసింది దాంతో అదే ఏడాది మార్చిలో వెలువడిన రషీద్ కిద్వాయి రచన పెంగ్విన్ ప్రచురణ సోనియా బయోగ్రఫీ గ్రంథంలో (అది ఆమె విశ్వాసం అంటూ) రాశారు.

**అందులోని వివరాలు ఇలా ఉన్నాయి.**


సోనియాగాంధీ ఇటలీ దేశానికి చెందిన క్యాథలిక్ క్రిస్టియన్ అనేది జగమెరిగిన విషయం. విదేశాల్లో యూనివర్సిటీలో ఆమెను రాజీవ్ గాంధీ ఇష్టపడటంతో వారి వివాహం భారతీయ సంప్రదాయం ప్రకారం ఇందిరాగాంధీ ఇక్కడ జరిగించారు. ఆ తర్వాత చరిత్ర మనకు తెలిసిందే. అయితే సోనియా గాంధీ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అయ్యాక ఆ పార్టీ కేంద్రంలో గెలిచాక ఆమె ఎవరు అనే దానిచుట్టూ చర్చ మొదలైంది.

ఆసక్తికరంగా క్రిస్టియన్ అయిన లోక్‌సభ మాజీ స్పీకర్ పి.ఎ. సంగ్మా సి.డబ్ల్యూ.సి. సమావేశంలో నీ విశ్వాసం మాట ఏమిటి నువ్వు క్యాథలిక్ క్రిస్టియన్ అవునా కాదా అంటూ నేరుగా ఆమెను అడిగాడు. ఆ తర్వాత 1999 జనవరి నాటికి ఆయన సోనియా క్రైస్తవ్యం ఆచరించడం లేదు అని ప్రకటించాడు సంగ్మా. ఈ ప్రకటన ఆమెకు దిగ్భ్రాంతిని కలిగించింది. అయితే ఆమెను సంగ్మా ఈ విషయం లో ఏమాత్రం ఉపేక్షించ లేదు. ఆమె భవిష్యత్తు ప్రధాని మంత్రిగా భారత ప్రజలు అంగీకారం సాధించడం కోసం తన మత విశ్వాసానికి కూడా దూరం అవుతున్నది అన్నాడు. సంగ్మా దృష్టిలో సోనియాది దైవ దూషణ. ఆయన అడిగాడు ఎవరైనా సరే తమ విశ్వాసాల విషయంలో మరొకరు దయా దాక్షిణ్యం కోసం ఒదిగి ఉండాల్సిన అవసరం ఏమొచ్చింది. నేను ఒక భారతీయుడుగా ఎంత గర్విస్తున్నానో ఒక క్రైస్తవుడైనందుకు అంతే గర్విస్తున్నాను. వాస్తవానికి నా చర్చికి నేను ఎంతో రుణపడి ఉన్నాను అన్నాడు.

నాయకుల విశ్వాసం విషయంలో 2004కి పరిస్థితి అలా ఉన్నప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబం విశ్వాసం విషయం ఏమిటి? అనేది కూడా చర్చనీయాంశమే ఎందుకంటే ప్రధానంగా ఇండియా హిందువులు అధిక సంఖ్యలో ఉండే దేశం కనుక పబ్లిక్ లైఫ్‌లో ఉండే నాయకులది క్రైస్తవం వంటి మైనారిటీ మొత్తం విశ్వాసం అయినప్పుడు ఆ అంశానికి ఉండే పరిమితులు దానికి ఎటు ఉంటాయి.

**సోనియా వేరు... వైఎస్ కుటుంబం వేరు**

**ఇక్కడే ఒక పెద్ద తేడా ఉంది. సోనియా గాంధీది రోమన్ క్యాథలిక్ విశ్వాసం. దానికి యూరప్ మూలాలు ఉన్నాయి. వైఎస్ కుటుంబానిది ఆసియా మూలాలున్న భారతీయ క్రైస్తవం.**



అయితే దీన్ని "కం వాట్ మే" అని సవాలుగా తీసుకోవడం అనేది వారి వ్యక్తిగత నిబద్ధతకు సంబంధించిన విషయం. ఏదైతేనేమి రెండు తరములలో కూడా డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రధానిగా యూపీఏ పాలన సాగింది. సోనియా గాంధీ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్‌గా ఉండిపోవలసి వచ్చింది. ఆ ప్రభుత్వం లోనే రాష్ట్ర విభజన జరిగాక బిజెపి గత పదేళ్ళుగా కేంద్రంలో అధికారంలో ఉన్న దాని మత రాజకీయాల లైన్ దానికి ఉన్నప్పటికీ ఏపీలో వైఎస్ కుటుంబం విశ్వాసాన్ని పదేళ్లలో బిజెపి ఎప్పుడు పొలిటికల్ ఎజెండా చేసే తెగువ చూపలేదు.


ఏమిటి అందుకు కారణం అన్నప్పుడు ఇక్కడే విషయం కొత్తటర్న్ తీసుకుంటుంది అదేమంటే సోనియాది వైయస్ కుటుంబానికి ఒకే రకమైన క్రైస్తవ్యం కాదు. అవి వేరువేరు ఇంకా స్పష్టంగా చెప్పాలి అంటే వైయస్ క్రైస్తవ్యం భారతీయమైతే సోనియా క్రైస్తవానికి అస్సలు ఆసియా మూలాలు కూడా లేవు. అది పూర్తిగా భిన్నమైంది విశ్వాసం విషయంలో లోతులు ఆమెకు బొత్తిగా తెలియవు. నిజానికి ఇది ఎంతో కొంత మేర తెలిస్తే మళ్లీ మోడీ బిజెపికే తెలుసు. ఇక చంద్రబాబు విషయానికొస్తే ఆయనకు ఏమీ తెలియకే అసలు ఈ సమస్య అంతా.

డాక్టర్ వైయస్ 2009 ఎన్నికల్లో కూడా పార్టీని రాష్ట్రంలో గెలిపించి అత్యధిక సంఖ్యలో కాంగ్రెస్ ఎంపీలను ఢిల్లీ పంపించాక అనుకున్న ప్రకారం ఎన్నికల ఫలితాలు వెలువడి పార్టీ గెలిచిన తర్వాత డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి కుటుంబంతో ఇజ్రాయిల్ జెరూసలేం పర్యటనకు వెళ్లాల్సి వచ్చింది అందుకు ఆయన అన్ని ఏర్పాట్లు చేసుకొని అనుమతి అడిగితే ఢిల్లీలో యూపీఏ-2 సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు పూర్తి అయ్యేంతవరకు వెళ్లొద్దు ఆగమని సోనియానుంచి ఆదేశం.

ఇక్కడ విషయం ఏమంటే ఆ యాత్రలో వైయస్ కుటుంబమంతా ఇజ్రాయేల్ పర్యటనలో జోర్డాన్‌నదిలో బాప్తీస్మం తీసుకున్నారు. సోనియాకు జోర్డాన్ నది ప్రాసెసింగ్ గాని ఆసియాలో భారత్ వంటి దేశాల్లో నదీ స్నానానికి ఉండే పవిత్రత గాని మొక్కుబళ్లు గురించి గానీ తెలిసే అవకాశం లేదు. బైబిల్ ల్యాండ్ ఆసియాలో ఉండటం ఒక భౌతిక వాస్తవికత. అక్కడి నుంచి లేఖనాలు తర్జుమాల రూపంలో రోమ్ ద్వారా యూరపులోకి ప్రవేశించిన తర్వాత ఆయాదేశాల ప్రపంచ వాణిజ్య అవసరాలకు బైబిల్ ఒక చుక్కానిగా ఉపకరించింది అనేది జగమెరిగిన సత్యమే. అలా ఇప్పటికి వందేళ్ళ క్రితం ఇక్కడికి వచ్చిన ఐరోపా మిషనరీలు ద్వారా ముందుగా ఆంగ్ల విద్యావంతులు అయిన ఇక్కడి కుటుంబాలు 'చర్చి'లకు దగ్గరగా ఉన్నవి మాత్రమే కావడం సహజమే.

**లెక్క తప్పింది...**
**లోకల్ నుండి పాన్ ఇండియాకు**

ఈ దాడితో జగన్ మరింత బలపడుతున్నారు. రాజీ పడకుండా ఎదురొడ్డి నిలబడుతున్నారు. నాయుడు వ్యూహం జగన్‌ను సదరన్ స్పైస్ గా మార్చింది. ఇప్పుడు జాతీయ స్థాయిలో జగన్ ఒక పాన్ ఇండియా లీడర్‌గా మారారు.




వాటిలో వై.యస్. కుటుంబం కూడా ఉన్నంత మాత్రాన, మన రాజకీయం కోసం దానికి ఇప్పటికిప్పుడు కొత్తగా 'యూరోపియన్' మూలాలు ఎక్కణ్ణించి వస్తాయి? ప్రపంచ మతమైన క్రైస్తవ్యంలో "తూర్పు క్రైస్తవ్యం' (ఈస్ట్రన్ క్రిస్టియనిటీ) గురించి తెలియని వారి సమస్య ఇది.

కడప జిల్లా జమ్మలమడుగులో సి.ఎస్.ఐ. కేంప్ బెల్ హాస్పటల్ 1891 లో ఆంగ్ల మిషనరీలు పెడితే మద్రాస్‌లో మెడిసిన్ చదివిన వై.ఎస్. వెంకటరెడ్డి కుమార్తె డా.వై.యస్. రత్నమ్మ అందులో గైనకాలజిస్టుగా పనిచేస్తూ తొలి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకుని రాయలసీమ ప్రాంత స్త్రీలకు దానిపట్ల అవగాహన కలిగించారు.

ఒకప్పుడు క్రైస్తవానికి "చర్చి" కేంద్రం అనేది నిజమే అయినా అది కేవలం ప్రాథమిక దశ. కామన్‌వెల్త్ దేశాల్లో "చర్చి"తో పాటుగా విద్య వైద్యం రెండు మౌలిక అంశాలుగా "చర్చి"కి అనుబంధంగా ఉండేవి. ఒకసారి అది ఒక 'మిషన్' రూపం తీసుకున్నాక కేవలం ఒక భవనం అయిన "చర్చితో క్రైస్తవ్యానికి ఇక పనిలేదు. పైగా "మిషన్"లో 'సరళీకరణ' అనే విముక్తి అంశ ఉండడంతో, విస్తరణలో దాని వ్యాప్తి బహురూపాలుగా మారుతుంది. మనం 1991 నుంచి అమలుచేసుకుంటున్న ఆర్థిక సంస్కరణలలో గానీ, లేదా అభివృద్ధి చెందుతున్న దేశాలకు లక్ష్యాలుగా UNDP ఇచ్చిన 'సస్టైయినబుల్ డెవలప్‌మెంట్ గోల్స్'లో ఉన్న అంశాలు గానీ ఈ 'మిషన్' కు ఏ మాత్రం భిన్నమైనవి కావు. అవి ఆ 'మిషన్'కు కొనసాగింపు మాత్రమే.

జగన్ మత విశ్వాసం లక్ష్యంగా, సిఎం చంద్రబాబు నాయుడు ఏపి అసెంబ్లీలో మాజీ టి.టి.డి. ఛైర్మన్ భార్య 'బైబిల్' పట్టుకున్నట్టుగా చెబుతూ ఉంటే, అదే కాలంలో భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఇజ్రాయేల్ లో 'అబ్రహామిక్' విశ్వాసాలైన-జుడాయిజం, క్రైస్తవ, ఇస్లాం, పుట్టిల్లు అయిన జెరూసలేం నుంచి "Israel is father land, India is mother land" (ఇజ్రాయేల్ భూమి తండ్రి అయితే, భారత్ భూమి తల్లి) అని బెంజమన్ నెతన్యాహు సమక్షంలోనే అనడం కేవలం యాదృచ్ఛికమే కావొచ్చు.

ఏపి ఎన్నికల్లో 2019లో గెలిచి జగన్మోహన్ రెడ్డి సిఎం అయినప్పుడు, 'ఫ్యామిలీ'తో ఆగస్టు మొదటి వారంలో నాలుగు రోజులు ఇజ్రాయేల్ వెళ్ళి వచ్చారు. మళ్ళీ 2024లో 'కూటమి' 164 సీట్లు గెలిచిన రెండేళ్ళు గడవక ముందే ఓడిన జగన్మోహన్ రెడ్డిని రాజకీయ ప్రత్యర్థిగా కాకుండా, అతని మతం ఎత్తిచూపుతూ 'క్రిస్టియన్' అంటూ లక్ష్యం చేస్తుంటే, జగన్ చేస్తున్నది ఏమిటి?

గతంలో సంగ్మా సోనియాను అడిగాడు, "ఈ పదవుల కోసం ఇలా నీ విశ్వాసాన్ని వొదులుకుంటావా?" అని. అయితే, ఏపీలో జరుగుతున్నది. అందుకు భిన్నం. ఎవ్వరూ అడగకుండానే జగన్ తనని తాను "ప్రూవ్" చేసుకుంటున్నాడు.

కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చి, స్వంత పార్టీ పెట్టుకుని, ఒక 'టర్మ్' ప్రభుత్వంలో ఉంటూ తనని తానూ నిరూపించుకుని కూడా ఘోరంగా ఓడాడు. కనుక, వంచడానికి ఇనుము ఎర్రగా కాలినప్పుడే పైన సమ్మెట దెబ్బపడాలి.

జగన్‌ను ఓడించాము కనుక, 'విశ్వాసం' అనే వ్యక్తి గత సున్నితాంసంపై దాడిచేసి అతణ్ని బలహీన పర్చాలి. ఏమయింది? సోనియా మాదిరిగా ఇక్కడ రాజీలేదు సరికదా, ఎదురొడ్డి మరీ జగన్ నైతికంగా బలపడుతున్నాడు. గెలిచింది. 11సీట్లు అయినా 'క్లీన్ ఇమేజి'తో రెండేళ్లకే అతడు 'పవర్ సెంటర్'గా మారాడు. జాతీయ మీడియాలో 'కూటమి' స్వీయ ప్రచారానికి కూడా 'జగన్'ను తమతో "క్యారీ" చేయక తప్పడం లేదు. ఇలా డిల్లీకి జగన్ ఒక 'సదరన్ స్పైస్'గా మారుతుంటే, దాన్ని 'పాన్ ఇండియా' ప్రొడక్టు చేస్తున్న నాయుడు 'విజన్' ఇప్పుడొక అతి పెద్ద ప్రశ్నార్థకంగా మారింది!

**-జాన్సన్ చోరగుడి**

(ది ఫెడరల్ సౌజన్యంతో..)

## సమస్యల వలయం - దేవుని సాయం

సమస్యలు, సమస్యలు! వేదనలు, ఆవేదనలు! అపజయాపజయాలు, అవమానాలు! అపవాదులు, ఆరోపణలు! ఆశలు, నిరాశలు! భయాలు, భంగపాటులు! అనారోగ్యాలు, ఆందోళనలు! తొందరలు, తొట్రు పాటులు! విషాదాలు, విమర్శలు! ఇవి తాకని వ్యక్తులు లేదు; ఏదో ఒక రూపంలో, ఏదో ఒక స్థాయిలో, ఎప్పుడో ఒకప్పుడు వీటిని అందరము రుచి చూసి వుంటాము. నేడు మానవ జీవితంలో ఇది మామూలు విషయాలైపోయినై. ఎందుకు? ఎందుకవి సార్వత్రికతను సంతరించుకొన్నాయి?



ఒకే ఒక కారణం-పాపం! దాని జన్మస్థలం-దేవుని తోట-ఏదేను వనం; కారకుడు-సాతాను; వాడికి సహకారులు -తొలి దంపతులు వారి చర్య ఆజ్ఞాతిక్రమం (1యోహాను 3:4). ఆజ్ఞాతిక్రమం అంటే, సృష్టికర్త నిర్దేశించిన పరిధిని దాటడం దాని పర్యవసానమే సార్వత్రిక పాపస్థితి, విశ్వమానవ ఆధ్యాత్మిక, నైతిక దుస్థితి. "పాపము చేయక మేలు చేయుచుండు నీతిమంతుడు భూమి మీద ఒకడైనను లేడు" (ప్రసంగి 7:20; యెషయా 1:5,6,18).

తత్ఫలితంగా దేవుడు - తాను సృజించిన మానవులతో - తన ప్రేమ బాంధవ్యాన్ని త్రెంచివేయలేదు. మానవులందరు ఆయన బిడ్డలే. అందుకే ఆయనకు మానవుల మీద హద్దులు లేని అనిర్వచనీయమైన ప్రేమ. ఆ ప్రేమవల్లనే మానవులందరి రక్షణార్థం అయనే మనుష్యకుమారునిగ పాపభూయిష్టమైన ఈ లోకానికి వచ్చి "దేవుని గొర్రెపిల్ల"గా అందరి పాపాలను మోసి సిలువపై మరణించాడు. ఆయన్ను విశ్వసించి, పాప క్షమాపణ పొందిన వారిని గూర్చి యోహాను ఇలా అన్నాడు. "ప్రియులారా ఇప్పుడు మనము దేవుని పిల్లలమై యున్నాము" (1యోహా. 3:2)

మానవనైజంలో ఒక చిత్రమైన లక్షణమేమంటే - దేవుణ్ణి చూడాలనే ఆశ. ఆ ఆకాంక్ష మానవులందరిలోను ఉంటుంది. నాస్తికులు సహా "దేవుణ్ణి చూపించు" అని సవాలు విసురుతుంటారు చూసారా? చూడాలని వాళ్లక్కూడ ఆశే! యేసు - మానవ రూపంలో వున్న దినాల్లో మనం లేము కనుక ఆయన్ను చూళ్లేదు. అయితే "చూడక నమ్మిన వారు ధన్యులు" అని ఆయన సూక్తి (యోహాను 20:29). ఆయన్ను చూడాలనే తపన ప్రతి మానవునిలో ఉంది. కాకపోతే నిజమైన దేవుడెవరో తెలియక కొందరు తెలిసినా సరిగ్గా నమ్మక మరికొందరు నానాయాతనలు పడ్తుంటారు. ఆత్మ రూపంలో ఆయన మన మధ్య నేడు కూడా ఉన్నాడు.

# సహనానికి ప్రతిరూపం స్త్రీ




అంతర్జాతీయ మహిళాదినోత్సవ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుతో రాష్ట్ర మహిళా కమీషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ, మంత్రులు సంధ్యా రాణి, అనిత, సవిత గార్లతో మహిళామణులు.

మహిళాదినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళామణులకు శుభాకాంక్షలు అందిస్తూ.. మహిళలు రాజకీయాలలో బాగా రాణించాలని కోరారు. ఇప్పటికే మహిళా మంత్రులు బాగా మగవారి కంటే సమర్ధవంతంగా పనిచేస్తున్నారని కొనియాడారు. దేశ రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ్ మహిళలందరికి స్ఫూర్తిదాయకం, ఎపి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా మహిళ, వ్యాపార రంగంలో దిట్ట అయిన ధీరూ భాయి అంబాని, మహిళలందరికి ఆదర్శప్రాయం అన్నారు.

కష్టానికి, ప్రేమకు, సహనానికి స్త్రీలు ప్రతిరూపమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కొనియాడారు.

సాధారణ మహిళ శక్తివంతంగా తయారవ్వాలని కోరారు. మహిళల అభ్యున్నతి కోసం డ్వాక్రా సంఘాల ఏర్పాటుకు పునది వేసింది నేనే అని, ఎపి పున:నిర్మాణమే కూటమి లక్ష్యమని, స్త్రీలను ఉన్నతస్థాయికి చేర్చేందుకు అన్ని మార్గాలు అన్వేషిస్తున్నామని, కుటుంబంలో మహిళలకు నాయకత్వం ఇచ్చేలా అనేక చర్యలు చేపట్టామని, ఆడవారికి ఆస్తిలో సమానహక్కు ఇచ్చిన ఏకైక నాయకుడు ఎన్టీఅర్. మహిళలకు సంపాదన ఎంత ముఖ్యమో ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని ప్రమాదకరమైన కేన్సర్లపై తగిన జాగ్రత్తలు తీసుకొని వైద్య పరీక్షలు చేయిస్తుందని అన్నారు. తల్లికి వందనం కింద ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 15వేల రూపాయల చొప్పున స్త్రీ శక్తి ద్వారా ఆర్టీసి బస్సులో ఇప్పటివరకు 50 కోట్ల మంది ఉచ్చితంగా ప్రయాణం చేసారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడు మహిళా పక్షపాతే.

## డిక్లరేషన్

డా॥ కొండెపోగు. బి.దేవిడ్ లివింగ్ స్టన్

నే చెబుతూనే వున్నా
దేవుళ్ళంతా ఒకటి కాదని
సదరు దేవుళ్ళ ముందు
మనుషులంతా ఒక్కటి కాదని
దేవస్థానాల ముంగిట్లో కులసత్రాలు,
రుసుము దర్శనాలు
వేర్పాటు చూపులు-అంటరానితనాలూ
ఆలయాల్ని, విగ్రహాల్ని అపచారాల పేర
అర్జెంటుగా కడుక్కునే కుత్సితాలు
పోటెత్తినప్పటి నుంచీ
నే చెబుతూనే వున్నా
అప్పుడెప్పుడో దేశ
ప్రథమ పౌరుడు కావొచ్చు
నిన్న మొన్న మీరాజాస్మిన్,
జేసుదాసులు కావొచ్చు
వివక్ష మాత్రం శాశ్వతమన్నది నిజం,
ఇక అంతా ఒకటే అనడం



పెద్ద టక్కరి మాట!
తాటాకు శిక్షస్మృతులు
తాజాగా డిజిటలైజ్ అవుతున్నాయి.
పీఠాధిపత్యాలు ఏనాటికీ
అస్పృశ్యుడికి దక్కవు
సమానత్వాలు వాక్రుచ్చే
నాలుకో తాటిమట్టో
అమాయకంగానో, యధాలాపంగానో
ఆంక్షల రంగస్థలం కేసి చూశావో-
తస్మాత్ జాగ్రత్త!
'డిక్లరేషన్' అంటూ వెంటబడతారు
ధర్మపరాయణులు నానా యాగీ చేస్తారు
అందుకే - నే చెబుతూనే వున్నా
దేవుళ్ళంతా ఒక్కటి కాదని
సదరు దేవుళ్ళముందు
మనుషులంతా ఒక్కటి కానే కాదని

## ప్రపంచశాంతికై కలిసికట్టుగా ప్రార్థించాలి

ఆ అజ్ఞానకాలములను దేవుడు చూచి చూడనట్లుగా ఉండెను; ఇప్పుడైతే అంతటను అందరును మారుమనస్సు పొందవలెనని మనుష్యుకు ఆజ్ఞాపించుచున్నాడు. అపో.కా. *17:30*

ఇశ్రాయేలు వారికి ఇది ఆదారు నెల, ఇది విమోచన పండుగ, ఇది విడుదల వేడుక, ఇది అంతరించిపోబోతున్న యూదా జాతిని ప్రమాదపుటంచుల నుండి కాపాడిన త్యాగమయి 'హదస్సా (ఎస్తేరు) 'సాహసోపేత గాథ, ఇది ఇశ్రాయేలు దేవునికి తప్ప ఎవరికీ తలవంచని రోషంతో బ్రతికే నీతిపరుడు మొర్దెకై వీర గాథ, ఇది ఇశ్రాయేలీయులపై నిత్యం విద్వేషాన్ని చిమ్మే మనస్తత్వంతో యూదు జాతిని తుడిచి పెట్టాలని ప్రయత్నించి నిలువునా పతనమైన ఆగాగీయ హామాను పతన గాథ, ఇది నీతిగా నిజానిజాలు తెలుసుకొని తీర్పునిచ్చిన సువిశాల పారసీక సామ్రాజ్యాధిపతి అహష్వేరోషు నీతి గాథ, ఇది తన స్వేచ్ఛ కోసం చక్రవర్తి అయిన భర్తనే ధిక్కరించి పదవి కోల్పోయిన మహారాణి వస్తిధిక్కార గాథ, యూదుల పూరీము పండుగ సమయంలోనే హామాను సహా పదిమంది కుమారులు పన్నిన కుట్ర విఫలమై ఉరితీయబడ్డారు.




1946లో ఆదారు మాసం పునరావృతమయింది, నాజీ జూలియస్ స్ట్రైకర్ సహా పదిమంది అనుచరులు ఉరితీయబడ్డారు, అవును ఆదారు మాసం మళ్ళీ పునరావృతం అయిందా!!? అయితే ఈసారి యూదులను ద్వేషించి పతనమయ్యే వంతెవరిది!!?

కానీ, కానీ, మనుషుల మధ్యవుండే విద్వేషాలు, అసూయలు, ప్రతీకారాలు పక్కన పెట్టి ప్రేమ, శాంతి, సమాధానాలతో, సోదర భావంతో జీవించి తరించాలని చాటిచెప్పిన ప్రేమా మయుడు యేసుక్రీస్తు ప్రభువు మాటలు విననంత కాలం ప్రపంచానికి ప్రశాంతత ఉండదు, కంటికి కన్ను, పంటికి పన్ను అని చెప్పే కఠినమైన పాత నిబంధనను వదిలి యేసుక్రీస్తు సూచించిన నిన్ను వలే నీ పొరుగు వారిని ప్రేమించు, భగవంతుని పూర్ణ హృదయంతో, పూర్ణ ఆత్మతో, పూర్ణ మనసుతో ప్రేమించు అని చెప్పిన క్రొత్త నిబంధనను మన మనసులలో నిలుపుకొని అంగీకరించి, పాటించినపుడే ప్రపంచంలో శాంతి, సమాధానాలు వెల్లివిరుస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు.

ఆ కరుణామయుని అంతరార్థాన్ని గ్రహించనతకాలం మనుషులు మానవత్వాన్ని కోల్పోయి అనాగరికులుగా పతనావస్థలో కూరుకుపోయే ప్రమాదం వుంది, అందుకే ప్రపంచశాంతికై మనం కలసికట్టుగా ప్రార్థించవలసిన అవసరం ఎంతయినా వుంది. ఆమెన్.

వినియోగదారులందరికీ ధన్యవాదాలు, మీ నమ్మకం మమ్మల్ని మరింత ఉత్తేజపరుస్తుంది
Proprietor : మల్లవరపు రమేష్‌బాబు
79810 75683
96522 46869
sagarborewells7@gmail.com
సాగర్ బోర్‌వెల్స్
డోర్ నెం. 7-548, యూకో బ్యాంక్ ప్రక్కన, గౌతమబుద్ధ రోడ్, మంగళగిరి - 522 503
CRI, TEXMO, KSB PUMPS
SUB-MERSEBLE MOTAR'S లభించును.
సాగర్ కన్‌స్ట్రక్షన్స్, సాగర్ ట్రేడర్స్, MARS Group
ఆశీర్వాద్, ఫెనోలెక్స్, సుధాకర్, సుప్రీమ్ వంటి
ISI మార్కు గల పైపులతో సరసమైన ధరలకు మీరు మెచ్చే విధంగా మీ నీటి అవసరాలను తీర్చేందుకు సంప్రదించండి :
5" 6" 7" 8" మరియు 9" DIA బోర్లు వేయబడును.

# “కలెక్టర్” ప్రాభవాన్ని పెంచిన “శ్రీ లక్ష్మీశా”



ప్రజల బాగోగులు అడిగి తెలుసుకుని పరిష్కరించిన వారెందరో ఉన్నారు. కాకపోతే అధికారపక్ష ఆధిపత్యం వల్ల కలెక్టర్లు కొంత స్తబ్దుగా ఉంటున్నారేమో అనిపిస్తుంది.

ఇటీవల ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్...శ్రీ లక్ష్మీశా వారి విధులను, నిధులను ప్రజలకు చేరువ చేస్తూ ప్రజలతో మమేకమైన తీరు ఆకట్టుకుంటుంది... వివిధ సమస్యలపై ప్రత్యేక దృష్టి... ఆయా రంగాలలో అధికారులతో నిపుణులతో.. చర్చలు తగిన విధంగా పరిష్కారాలకు కృషి చేయడం.... కళలు/ కళాకారులు/కవులు/ రచయితలను ప్రోత్సహిస్తూ.. తన అభిరుచిని చాటుకుంటున్నారు. ఇలా ప్రజాహిత కార్యక్రమాలు ఎన్నో చేస్తూ ప్రజలకు రోజూ చేరువలో ఉండే కలెక్టర్ల జాబితాలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా ప్రధములుగా ఉంటారు.

కలెక్టర్లు ఎవరైనా ప్రభుత్వ సంబంధమైన విధులు సమర్ధవంతంగా నిర్వహిస్తూ, మరో వైపు తన అభిరుచిని చాటుకోవడం... అందులో భాగంగా కళాకారులతో మమేకం కావడం లక్ష్మీశా గారికే చెల్లింది..

ఆయన కళారంగంకు సన్నిహితం అయ్యారు... ఆంగ్ల సాహిత్యాభిమానులకు బెర్నార్డ్ షా ఎంత సన్నిహితులో.... కలెక్టర్ లక్ష్మీశా గారు, కూడా తెలుగు కళాకారులకు, సాహిత్యాభిలాషులకు అంత దగ్గరయ్యారు.

స్వర్ణదీపిక ఇటీవల కలెక్టర్ కార్యకలాపాలపై దృష్టి పెట్టినప్పుడు ఆయన ప్రజా పరిపాలన పై దృష్టి పెట్టిన తీరు ఒకింత ఆశ్చర్యాన్ని కలిగించింది. నెలలో ఒక్కరోజు కూడా ప్రజల మధ్యకు రాకుండా ఉండిన పరిస్థితులు కనబడటం లేదు. ఒక్కొక్క రోజు అయితే మూడు నుంచి నాలుగు పర్యాయాలు జిల్లాలో అనేక గ్రామాల్లో స్వయంగా తిరిగి ఆయన ప్రభుత్వ కార్యకలాపాలపై సమీక్షలు నిర్వహిస్తూ ప్రజా పరిపాలన కొనసాగిస్తున్న తీరు శ్లాఘనీయం.

గత ఫిబ్రవరి నెలలో ప్రజాహిత కార్యక్రమాలు ఎన్నో నిర్వహించిన తీరు మనం చూడగలం. యన్టీఆర్ భరోసా సామాజిక భద్రత విషయంలో పారదర్శకతతో, జవాబుదారీతనంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని వెల్లడించడానికి విజయవాడ ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో ప్రజలతో ముఖాముఖి కలుసుకున్నారు.

మైలవరం మండలంలో భూవివాదాలకు చెక్ పెట్టేందుకు భూసమస్యల పరిష్కారానికి, మహిళల భద్రతకు భరోసా కల్పిస్తూ, స్వర్ణాంధ్ర సాధనకు వికసిత్ భారత్ వికాసానికి అక్షరాంధ్ర వెలుగుకు కృషి చేశారు. రాజధాని పనుల్లోను చాలా చురుకైన పాత్ర



నిర్వహిస్తూ రెవెన్యూ, అటవీశాఖ అధికారులకు అనేక సూచనలిచ్చారు.

టూ వీలర్స్, ఆటోల వారి నిర్లక్ష్య డ్రైవింగ్ కారణంగాను, ట్రాఫిక్ నిబంధనలు పాటించే విధంగాను హెల్మెట్ వాడకం ద్వారా తగ్గించగలిగే యాక్సిడెంట్స్ నివారణ కొరకు ఆయనే స్వయంగా ప్రజల మధ్యకు వచ్చి హెల్మెట్ ధరించి వాహనం నడిపి ప్రజలకు అవగాహన కల్పించే ప్రయత్నం గొప్పది. ప్రజా సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా ప్రజల్లో విశ్వాసాన్ని పాదుగొల్పుతున్న యన్టీఆర్ జిల్లా కలెక్టర్ శ్రీ లక్ష్మీశా గారు కలెక్టర్ ప్రాభవాన్ని పెంచుతున్నారు. ఇదే తరహాలో అన్ని జిల్లాల కలెక్టర్లు పనిచేస్తే ఆంధ్రప్రదేశ్ ఇతర రాష్ట్రాలకన్నా ఎంతో ముందంజలో ఉంటుంది.



పి4 కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు హామి మేరకు కొండ్రు వెంకట్రావమ్మ బంగారు కుటుంబానికి ప్రభుత్వం నుంచి ఇళ్ళ స్థలం, ఇంటి మంజూరు ఆటో, కుట్టు మిషన్ ఇప్పించడంతో పాటు పిల్లలను ఉన్నత చదువులు చదించేవిధంగా చర్యలు తీసుకుంటున్నప్పటి దృశ్యం



సురక్షిత మంచినీటి సరఫరా గ్రామీణ నీటి సరఫరా పథకాల పనులపై, మెడికల్ & హెల్త్, భూగర్భజలశాఖ, పంచాయితీరాజ్, ఆర్‌డబ్ల్యూయస్, విద్యా, మహిళా శిశుసంక్షేమ శాఖల ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశంలో అధికారులు సమన్వయంతో ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్న కలెక్టర్ జి. లక్ష్మీ శా గారు



విజయవాడ సివిఆర్ హైస్కూల్ తనఖీచేసిన సందర్భంలో విద్యార్థులను పరీక్షలు ధైర్యంగా ఎదుర్కొనేలా చర్యలు తీసుకోవాలని పరీక్షా ఫలితాలలో పూర్తి స్థాయి లక్ష్యాలు సాధించి తల్లి దండ్రుల పెట్టుకున్న నమ్మకాన్ని రెట్టింపులు చేసేవిధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ శ్రీ లక్ష్మీశా తెలియజేసారు.



నందిగామ పట్టణంలో గ్రోమోర్ ఎరువులు, పురుగుమందుల దుకాణాన్ని ఆకస్మిక తనిఖీ చేసి అమ్మకాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అత్యంత పారదర్శికంగా జవాబుదారీతనంతో ఎరువులు పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలిచ్చారు.



ఆవకాయ్ సినిమా సంస్కృతి, సాహిత్యాల అమరావతోత్సవం, భవాని ద్వీపంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో సంప్రదాయ కళల పరిరక్షణలో “నగాడ” వాయిద్యం వాయించి సాంస్కృతిక వారసత్వాన్ని భావితరాలకు చేరవెయ్యాలని ప్రజలనుద్దేశించి మాట్లాడారు.

## సోషల్ మీడియా ద్వారా వచ్చే సవాళ్ళను ఎదుర్కోవాలి



శనివారం స్థానిక కన్వెన్షన్ సెంటర్‌లో సిఆర్ మీడియా అకాడమీ మరియు “స్వేచ్ఛ-ది ఫ్రీడమ్ ఫౌండేషన్” సంయుక్తంగా నిర్వహించిన సెమినార్‌లో జస్టిస్ మహేశ్వరి కీలక వక్తగా పాల్గొన్నారు. సోషల్ మీడియా దుర్వినియోగం మరియు ఉద్భవిస్తున్న సవాళ్లను ఎదుర్కోవ డానికి ప్రస్తుత తరాన్ని సిద్ధం చేసు కోవాలని ఆయన పిలుపునిచ్చారు. వినియోగదారులను నియంత్రించడం కంటే, కంటెంట్ సృష్టి మరియు వ్యాప్తిలో ప్రాథమిక పాత్ర పోషించే వ్యక్తులు మరియు సంస్థలపై ఎక్కువ జవాబుదారీతనం విధించాలని ఆయన నొక్కి చెప్పారు.

డిజిటల్ యుగంలో స్వేచ్ఛ మరియు బాధ్యత మధ్య సమతుల్యతను నావిగేట్ చేయడం కేవలం న్యాయమూర్తులు లేదా శాసనసభ్యుల పని మాత్రమే కాదు, సమిష్టిపౌర బాధ్యత అని ఆయన గమనించారు. ఐటీ చట్టం వంటి ప్రస్తుత చట్టాలు తరచుగా హాని జరిగిన తర్వాత మాత్రమే అమల్లోకి వస్తాయని, అల్లర్లను ప్రేరేపించడం లేదా ప్రతిష్ట దెబ్బతినడం వంటివి జరుగుతాయని ఆయన పేర్కొన్నారు. నష్టం జరగకముందే సమస్యలను పరిష్కరించగల చురుకైన మరియు సాంకేతికంగా సమర్థవంతమైన సంస్థల నియంత్రణ, స్వేచ్ఛను అణచివేయ కూడదు లేదా రాజ్యాంగ క్రమాన్ని దెబ్బ తీసేందుకు స్వేచ్ఛను ఆయుధంగా ఉపయోగించుకోకూడదని ఆయన హెచ్చరించారు.

సోషల్ మీడియా ఎడిటర్లు వంటి సాంప్రదాయ మధ్యవర్తులను తొలగించినప్పటికీ, అదే సమయంలో కొత్త



అల్గోరిథం ఆధారిత మధ్యవర్తులను సృష్టించిందని జస్టిస్ మహేశ్వరి పేర్కొన్నారు. ఈ అల్గోరిథంలు తటస్థత, సమతుల్యత లేదా సామాజిక సామరస్యాన్ని ప్రతిబింబించవని ఆయన ఎత్తి చూపారు. సాంప్రదాయ జర్నలిస్టులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, ప్లాట్ ఫామ్ ఆధారిత వేగంతో పోటీ పడాలనే ప్రలోభాలను నిరోధించాలని, వాటి విలువ వైరల్‌లో కాదు, ధృవీకరణ మరియు సత్యంలో ఉందని నొక్కిచెప్పారు. అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు.

ప్రతితరం దాని స్వంత సవాళ్లను ఎదుర్కొంటుందని, ప్రతి యుగంలో సౌలభ్యం కంటే ధైర్యాన్ని, నిశ్శబ్దం కంటే సత్యాన్ని ఎంచుకునే వారు ఉంటారని ఆయన వ్యాఖ్యానించారు. అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాల మధ్య ప్రతి తరం దానిని కాపాడుకోవాలనే అవగాహనతో రాజ్యాంగ నిర్మాతలు ఆర్టికల్ 19(1)(ఎ) కింద వాక్ స్వేచ్ఛను పొందుపరిచారని ఆయన అన్నారు.

## దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చాలి




మాట్లాడుతున్న రాంభూపాల్

సామాజికంగా, ఆర్థికంగా వివక్షకు గురవుతూ ఇబ్బందులు పడుతున్న దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చాలని ప్రజాశక్తి డిప్యూటి ఎడిటర్ వి.రాంభూపాల్ అన్నారు. ఈ అంశంపై బ్రాడీ పేటలోని యుటిఎఫ్ హాల్‌లో కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంద్ర మాల్యాద్రి అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. రాంభూపాల్ మాట్లాడుతూ మతం మారినంత మాత్రాన కులంపోదని, మత స్వేచ్ఛను రాజ్యాంగం కల్పించినా పాలకవర్గాలు దళిత క్రైస్తవు లను ఎస్సీ జాబితాలో చేర్చకపోవడం సరికాదని అన్నారు. రాజ్యాంగం దళితులందరికీ ఎస్సీ హోదా కల్పించినా, హిందూ బౌద్ధ, సిక్కు మతాల్లోని వారికే వర్తింపచేసి దళిత క్రైస్తవులకు వర్తింప చేయకపోవడం వారిని అవమానించటమేనని అన్నారు. దళిత క్రైస్తవ అసోసి యేషన్ అధ్యక్షులు కర్రా హేనక్ బెంజిమన్ మాట్లాడుతూ దళితులు ఎదుర్కొంటున్న స్థానిక ప్రధాన సమస్యలలో శ్మశానాల సాధన కోసం కెవిపిఎస్ మాత్రమే పోరాటం చేస్తోందన్నారు.

# క్రైస్తవులు 40 రోజులు ఉపవాస దినాలు ఎలా ఆచరిస్తారు?

-డా॥ హొరెత్ బి. మల్లిపూడి, తణుకు

### శ్రమల కాలం / లెంట్ సీజన్ / మండల కాలం (Lent Days)

"ఇప్పుడైనను మీరు ఉపవాసముండి కన్నీరు విడుచుచు దుఃఖించుచు మనః పూర్వకముగా తిరిగి నాయొద్దకు రండి. ఇదే యెహోవా వాక్కు" యోవేలు 2:12

లెంటును (శ్రమల కాలం) గూర్చి పరిశుద్ధ గ్రంథంలో ఎక్కడా వ్రాయ బడక పోయినా నలభై దినాల గూర్చి పరిశుద్ధగ్రంథంలో ఎంతో వివరంగా వ్రాశారు. గనుక నలభై అనే సంఖ్యకు బైబిల్లో చాలా ప్రత్యేకత ఉన్నది.

**లెంట్ సీజన్ :-** 'లెంటు' అనే పదం పాత ఇంగ్లీషు (Anglo-Saxon) పదమైన "lencten" లెంక్టన్ నుండి వచ్చినది. ఈ లెంటు అను పదంనకు చీల్చు, చిగుర్చు అని అర్థం. ఈ పదం ఏ సందర్భంలో ఉపయోగిస్తారో పరిశీలిస్తే...."వసంత కాలంలో" ఈ మాట పదే పదే అంటుంటారు.

ఈ కాలంలో క్రొత్త చిగురు రావటం, పూతలు పూయటం, అప్పటి వరకు నేలలో దాగి యుండిన విత్తనాలు నేలను చీల్చుకొని బయటకు మొక్కలుగా రావటం, ఎదిగి పూత పూయటం, పువ్వులు కాయలుగామారటం చూస్తాం. ఆ సందర్భంలో అని మనం చెప్పవచ్చు.

ఆత్మీయంగా దీనిని పోల్చి లెంట్ అనగా హృదయంలోని దుఖంలో నుండి సంతోషం చీల్చుకొని బయటకు రావడం అని భావిస్తారు. తత్ఫలితంగా ఆత్మీయంగా ఎండిన, బెరడు కట్టినట్టు ఉన్న మన జీవితాల్లో బెరడును చీల్చుకొని, క్రొత్త చిగురులు ఏర్పడేందుకై అంటే ఆధ్యాత్మిక నూతనత్వం కలగాలని ఈ 40 రోజుల శ్రమలకాల ధ్యానాలు ఏర్పాటు చేయబడ్డాయి.

40 అనే సంఖ్యకు బైబిల్లో చాలా ప్రత్యేకత ఉంది. 40ను గ్రీకు భాషలో టెస్సరకోంటా అని, 40 రోజుల కాలాన్ని లాటిన్ భాషలో క్వాడ్రగెసిమ quadrgsima అని అంటారు. దీనికి అర్థం 40 రోజులు. 40 రోజులను ఒక మండల కాలంగా ఎంచి ఈ కాలమును మండల కాలం అంటారు.

### బైబిల్ లో 40 రోజులు-ప్రాధాన్యత

పరిశుద్ధ గ్రంథంలో అనేక సందర్భాలలో 40 దినాలు సిద్ధపాటు కాలంగా, పరీక్ష కాలంగా, శోధన కాలంగా చెప్ప బడటం చూస్తాము. 40 అనే సంఖ్య బైబిల్లో 146సార్లు చూడగలం.

బైబిల్ - కొన్ని ప్రధానమైన సందర్భాల్లో 40 రోజులు ప్రస్తావన

1. ఆది. 7:17 జలప్రళయం వచ్చినప్పుడు 40 దివారాత్రులు వర్షం కురిసింది.
2. ఆది. 8:6, 7 జల ప్రళయం వచ్చిన తర్వాత 40 రోజులకు నోవహు కాకిని వదిలాడు.
3. ఆది. 50:3 యాకోబు మరణం తర్వాత అతని దేహం సిద్ధ పరచిన కాలం.
4. నిర్గమ. 2:1-15 మోషే ఐగుప్తులో గడిపిన 40 సంవత్సరాలు,
5. నిర్గమ. 2:11- 7:7, అ.కార్య 7:30 కాపరిగా మోషే గడిపిన మరో 40 సంవత్సరాలు.
6. నిర్గమ. 7:8, ద్వితీ. 34:13 ఇశ్రాయేలు ప్రజలను వాగ్దాన దేశం నడిపిస్తూ 40 సంవత్సరాలు.
7. సంఖ్యా. 13:2, 25 వేగుల వారు కనానులో ఉన్న కాలం 40 రోజులు.
8. నిర్గమ. 24:18, 34:28, ద్వితీ 9: 9, 25 మోషే 3సార్లు 40 దినములు చొప్పున ఉపవాసం ఉన్నాడు.
9. ద్వితీ 8:2-5 ఇశ్రాయేలు ప్రజలు 40 సంవత్సరాలు అరణ్యంలో తిరిగారు.
10. ద్వితీ 25:3 ప్రకారం 40 కొరడా దెబ్బలు కొట్టాలి.
11. 1 రాజులు 19:8 ప్రవక్త అయిన ఏలీయా 40 రోజులు ఉపవాసం ఉన్నాడు.
12. 1 సమూ 17:16 గొల్యాతు సవాలు 40 దినాలు.
13. 1 సమూ 4:18 ఏలీ ప్రవక్తగా 40 సంవత్సరాలు.
14. అ.కార్య 13:21 సౌలు 40 సంవత్సరాలు.
15. 2 సమూ. 5:4, దావీదు 40 సంవత్సరాలు
16. 1 రాజులు 11:42 సొలోమోను 40 సంవత్సరాలు.
17. మత్త. 4:2 ప్రభువైన యేసుక్రీస్తు తన బహిరంగ పరిచర్య ప్రారం భానికి ముందు సిద్ధపాటుగా అరణ్య ములో గడిపిన 40 దినాల ఉపవాస కాలం (మత్తయి 4:2, లూకా 4:1).
18. అ.కార్య. 1:3 పునరుద్ధానం తర్వాత యేసుక్రీస్తు 40 రోజులకు ఆరోహణం అయ్యారు.

**ఇంకా చాలా ఉన్నాయి....**

40 రోజుల శ్రమల కాలం ఎలా వచ్చింది?

- క్రీ శ 130 - 200 సంవత్సరాల కాలంలో జీవించిన సంఘ పితరుడు ఐరేనియస్ తన రచనల్లో లెంట్‌ను ఉదహరిస్తూ కొన్ని దినాల ఉపవాసం గా పేర్కొన్నాడు.
- క్రీ. శ 325లో నికియా/నైసియ అను ప్రాంతంలో కాన్స్టంటైన్ చక్రవర్తి అధ్వర్యంలో జరిగిన ప్రపంచ క్రైస్తవ నైసీయ సమావేశంలో ఒక మంచి కారణం కొరకు ఈ లెంటు కాలాన్ని తప్పక పాటించాలనే ఒక నిర్ణయం జరిగింది.
- ఎలా ఈ లెంట్ సీజన్ నిర్ణయిస్తారు.
- ముందుగా ఈస్టర్ రోజును నిర్ణయిస్తారు. మార్చి తర్వాత వచ్చే పౌర్ణమికి దగ్గరలోని ఆదివారాన్ని ఈస్టర్ రోజుగా నిర్ణయిస్తారు.
- అక్కడనుండి 46 రోజులు వెనక్కి లెక్కించి, భస్మ బుధవారాన్ని Ash Wednesday నిర్ణయిస్తారు.
- ఈస్టర్ ఆదివారానికి ముందు వచ్చే ఆదివారాన్ని మట్టల ఆదివారం Palm Sunday అంటారు.
- మట్టలాదివారం నుండి ఈస్టర్ ముందు శనివారం వరకున్న 7 రోజులను పరిశుద్ధవారం Holy Week అంటారు.
- పరిశుద్ధ వారంలో వచ్చే శుక్రవారం శుభ శుక్రవారం Good Friday అంటారు. అది శిలువ చేయబడిన రోజు.
- శ్రమల కాల సీజన్ ఈస్టర్ ఆదివారంతో ముగుస్తుంది.
- క్రైస్తవ మండల కాలం భస్మబుధవారంతో మొదలై, ఈస్టర్ ముందు రోజైన పరిశుద్ధ శనివారంతో ముగుస్తుంది (ఆదివారాలు మినహాయించి).
- కేవలము ఈ Lent Daysలో మాత్రమే పరిశుద్ధంగా జీవించాలనే రూలు లేదు

**అయితే.....**

- కొంత మంది ఈ Lent Daysలో మందు త్రాగను, సిగరెట్లు కాల్చను, సినిమాలు, సీరియల్స్ చూడను, బూతులు మాట్లాడను, పార్టీలు చేస్కోను, మాంసం తినను, తెలుపు రంగు వస్త్రాలు మాత్రమే వేసుకుంటాను అని ఇలాంటి ఎన్నో గొప్ప గొప్ప తీర్మానాలు చేస్తుంటారు. అది మంచిదే...

కేవలము ఈ Lent Daysలో మాత్రమే పరిశుద్ధంగా జీవించాలి, మిగతా రోజులలో నా ఇష్టానుసారముగా జీవిస్తాను అంటే అది ఎలా సాధ్యం? దేవుని యందు భయ భక్తులు గల నిజ క్రైస్తవులు సంవత్సర కాలమంతా (జీవిత కాలం) పరిశుద్ధంగానే జీవిస్తారు. నిత్యం పరిశుద్ధంగా జీవించడానికి, సమాధానం కలిగి ఉండటానికి ప్రయత్నిస్తారు అంతే కాని ఒక కాలంలో మాత్రమే మేము పరిశుద్ధముగా జీవిస్తాము అని తీర్మానం చేసుకోరు. చేసుకోకూడదు.

## ఫెయిత్ & ప్రేయర్ ప్రాక్టీస్



హించే ఉపవాస ప్రార్థనలు ఈ విధంగానే సత్ఫలితాలను ఇస్తున్నాయి. ఏసుక్రీస్తు కూడా తన తండ్రి సన్నిధిలో తాను జీవించిన కాలంలో 40 దినాల ఉపవాస ప్రార్థన నిర్వహించి ఐహిక, లౌకిక, ఆకలి జయించినట్లు బైబిల్‌లో చదువుతాము.

దీనిని విశ్వసించి క్రైస్తవులలో చాలా శాఖలలో పరిపరి విధాలుగా ఈ 40 దినాలు పాటిస్తూ ఉంటారు. ఫిబ్రవరి 15వ తేదీ (భస్మ బుధవారం) నుండి ఏప్రిల్ 5వ తేదీ (ఈస్టర్) వరకు ఆదివారాలు మినహాయించి 40 దినాలు ఉపవాస ప్రార్థనాదినాలుగా నిర్వహిస్తూ ఉంటారు. వీటివల్ల మానసిక శారీరక భావావేశ అల్లకల్లోల స్థితి గతుల నుండి మనిషి ఉపశమనం పొందుతాడని గురువులు చెబుతారు. వాటిని విశ్వాసులు అనుసరించి ఐహిక, లౌకిక విచారణ (శోధనల) నుండి స్వస్థతలు పొందుతుంటారు.

ఫలితంగా వారి విశ్వాసాన్ని దృఢ పరుచుకుంటూ ప్రార్థనలో కొనసాగుతూ ఉంటారు.

# పెరిగిపోతున్న ఉష్ణోగ్రతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

-ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ, ప్రఖర్ జైన్

- మార్చి నుంచే సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు
- ఏప్రిల్, మే నెలల్లో తీవ్రతరం
- ప్రాణ నష్టం జరగకుండా చర్యలు
- వేడిగాలులతో వడదెబ్బ బారినపడే ప్రమాదం
- ఎండలపై సమాచారంకు విపత్తుల సంస్థ టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 18004250101
- ప్రజలకు ఎప్పటికప్పుడూ వడగాల్పుల హెచ్చరిక సందేశాలు
- తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలి




రాష్ట్రంలో ఎండలు నెమ్మదిగా ముదురుతున్నాయి. మార్చి మొదట వారం నుంచే సూర్యుడు సుర్రుమనిపిస్తున్నాడు. మధ్యాహ్నం సమయంలో బయటికెళ్తే.. చెమటలు కక్కిస్తున్నాడు. బయట అడుగు పెట్టేందుకు జనం భయపడుతున్నారు. ఏప్రిల్, మేలో భానుడు మరింత భగ్గుమంటున్నాడు.

**మార్చి, ఏప్రిల్, మేలో తీవ్రతరం...**

ఈ ఏడాది కూడా ఏప్రిల్, మే నెలలతోపాటు మార్చి నుంచే ఎండల తీవ్రత క్రమేపీ పెరగనుందని, దీంతో పాటు వడగాల్పుల ప్రభావం కూడా అధికంగా ఉంటుందని భారత వాతావరణ శాఖ బులెటిన్‌లో పేర్కొందని విపత్తుల సంస్థ ఎండి ప్రఖర్ జైన్ తెలిపారు.

మార్చి నుంచి మే నెల వరకు చూసుకుంటే శ్రీకాకుళం, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, అన్నమయ్య, కడప, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలు మినహా మిగతా చోట్ల సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదు కానున్నట్లు తెలిపారు. అలాగే గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో తీవ్రమైన వడగాలులు వీచే అవకాశం ఉందన్నారు. ప్రజలకు విపత్తుల సంస్థ నుంచి వడగాల్పుల హెచ్చరిక సందేశాలు వచ్చి నప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసు కోవాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు ఎండలతో పాటు క్యుములోనింబస్ మేఘాల వలన ఆకస్మికంగా భారీ వర్షాలు, పిడుగులు పడను న్నందున చెట్ల క్రింద ఉండకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

**ఎండ ప్రభావానికి గురికాకుండా వేసవి జాగ్రత్తలు..**

ఎండతీవ్రతకు గురికాకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన కొన్ని ముఖ్యమైన ముందస్తు జాగ్రత్తలు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వివరించారు. ఇంటి వాతావరణం చల్లదనం కోసం ఇంటిపై కప్పులపై వైట్ పెయింట్, కూల్ రూఫ్ టెక్నాలజీ, క్రాస్ వెంటిలేషన్, థర్మోకోల్ ఇన్సులేషన్‌ను వంటివి ఏర్పాటు చేసుకోవాలన్నారు. మేడపైన మొక్కలు, ఇంట్లోని మొక్కలు (ఇండోర్ ప్లాంట్స్) భవనాన్ని చల్లగా ఉంచుతాయి. అదే విదంగా ఉష్ణతాపాన్ని తగ్గిస్తాయి. ఇంటి పరిసరాల్లో మొక్కలు పెంచుకోవాలన్నారు. వంటగది తలుపులు, కిటికీలను తీసివుంచితే తగినంత గాలి వచ్చే విదంగా చూసుకోవాలన్నారు.

ఆంధ్రప్రదేశ్
క్రైస్తవ డైరెక్టరీ 2026

2026 డిసెంబర్ లోపు
విడుదల చేయబడుతుంది

సంపూర్ణ & విశ్వసనీయ
క్రైస్తవ సూచిక డైరెక్టరీ

ఇందులో చేర్చబడే సమాచారం
- అన్ని విభాగాల (డినామినేషన్) చర్చిలు
- క్రైస్తవ సంస్థలు & సంఘాలు
- బైబిల్ కళాశాలలు
- క్రైస్తవ పుస్తక దుకాణాలు

దయచేసి క్రింది పేర్కొన్న వివరాలను
వాట్సాప్ చేయండి
- చర్చ్/సంస్థ పేరు
- పూర్తి పోస్టల్ చిరునామా
- ఫోన్ నంబర్
- ఇమెయిల్ ఐడి
- పాస్టర్/డైరెక్టర్ పేరు

మరిన్ని వివరముల కొరకు
మమల్ని సంప్రదించండి
Jacob Chinnappa
98480 57610
jacobchinnappa@gmail.com

## విజయవాడలో మరో దంతవైద్యశాల



గోసాల మురలీకృష్ణ (విశ్రాంత ఎయస్‌పి) గారి కుమార్తె డాక్టర్ జి. బిందుమాధవి భీమ దంతవైద్యశాల ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్‌టిసి ఛైర్మన్ కొనకళ్ళ నారాయణరావు గారు, విజయవాడ యంయల్ఎ గద్దె రామ్మోహన్ రావు అనురాధ దంపతులు బిసి సంఘం, బిజెపి రాష్ట్ర నాయకులు వీర్ల కృష్ణయాదవ్ గారు యస్‌సి., యస్‌టి. జర్నలిస్ట్ అసోసియేషన్ అరిసె శ్రీహరి బాబు, సీనియర్ జర్నలిస్ట్ సూర్యదిన పత్రిక స్టేట్ బ్యూరో ఇన్‌ఛార్జ్ కుంపటి జయకర్ బాబు ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

దేవునికి మహిమ
Glory to God
మానవ సేవ
Service to Humanity

క్రీస్తు సంఘము CHURCH OF CHRIST
బైబిల్ విశ్వవిద్యాలయము BIBLE UNIVERSITY

జాక్‌నెల్ ఇన్‌స్టిట్యూట్
JACK NELLE INSTITUTE

"..... ఇతరులకును బోధించుటకు సామర్థ్యము గల నమ్మకమైన మనుష్యులకు అప్పగింపుము." 2 తిమోతి 2 : 2
"…. Commit these to faithful men who will be able to teach others also." 2 Tim. 2 : 2

బైబిల్ ట్రైనింగ్ అడ్మిషన్ల వివరములు

| | |
|---|---|
| సి.బి.ఎస్. (6 వారాలు) | : ప్రతి సం॥రం ఏప్రియల్-మే |
| డి.బి.ఎస్ (3 నెలలు) | : ప్రతి సం॥రం సెప్టెంబర్,డిసెంబర్, మార్చి |
| ఎ.బి.ఎస్ (2 సం॥రాలు) | : ప్రతి సం॥రం సెప్టెంబర్ |
| బి.బి.ఎస్ (3 సం॥రాలు) | : ప్రతి సం॥రం సెప్టెంబర్ |

BIBLE TRAINING ADMISSIONS

| | |
|---|---|
| CBS (6 WKS) | : EVERY YEAR APRIL-MAY. |
| DBS (3 MONTHS) | : EVERY YEAR SEP,DEC,MAR. |
| ABS (2 YRS) | : EVERY YEAR SEPTEMBER. |
| BBS (3 YRS) | : EVERY YEAR SEPTEMBER. |

అన్ని కోర్సులు, ఇంగ్లీషు, హిందీ మరియు తెలుగు మీడియంలో, పురుషులు, స్త్రీలు, దంపతులకు కలవు. టెక్నికల్ కోర్సులు అనగా కంప్యూటర్, టైలరింగ్, ప్రింటింగ్ మొదలగునవి కూడా నేర్పబడును. ఉచిత శిక్షణ, స్టేషనరీ, స్టైఫండ్, ప్రాథమిక వైద్యం, భోజనం మరియు వసతి (పురుషులకు, స్త్రీలకు మరియు దంపతులకు ఉచిత శిక్షణ కలదు).

ALL COURSES AVAILABLE IN ENGLISH, HINDI & TELUGU MEDIUM FOR MEN, WOMEN & COUPLES WITH TECHNICAL COURSES LIKE COMPUTERS, TAILORING, PRINTING, ETC. FREE TRAINING, STATIONARY, STIPEND, BASIC MEDICAL CARE, BOARDING & LODGING (SEPARATE ACCOMMODATION FOR MEN, WOMEN & COUPLES).

★COMPUTERS ★OFFEST PRINTING ★BINDING ★TAILORING ★HOME APPLIANCES★

బైపాస్ రోడ్ ఓవర్ బ్రిడ్జి దగ్గర, నిడమానూరు - 521104. కృష్ణాజిల్లా, విజయవాడ. ఆంధ్ర ప్రదేశ్. 9848144702.

A Gentle Daily Reminder

Drink enough water
Eat balanced meals
Do some exercise
Manage stress mindfully

తగినంత నీరు తాగండి
సమతుల్యమైన ఆహారం తీసుకోండి
కొద్దిసేపు వ్యాయామం చేయండి
ఒత్తిడిని నియంత్రించండి






హోప్
హోమియో కేర్
- మీ ఆరోగ్యానికి భరోసా -

Dr. K Nikhil Joshua (BHMS, MA Psychology) Ph: 7780544705
Opposite Bank of Baroda, Devasthanam road, Mangalagiri
Treatment for all acute, chronic, and seasonal conditions.

మీ ప్రతి ప్రింటింగ్
అవసరతల కొరకు
సంప్రదించగలరు
9392135100
7207207281
swarnadeepika1993@gmail.com

| | | | |
|---|---|---|---|
| పాంప్లేట్స్ | క్యాలెండర్స్, డైరీలు | పోస్టర్స్ | విజిటింగ్ కార్డ్స్ |
| బుక్స్ | స్టిక్కర్లు | ఫ్లెక్స్ బోర్డ్స్ | కలర్ ప్రింట్స్ |
| బైండింగ్ వర్క్లు | వెడ్డింగ్ కార్డ్స్ | వినైల్ స్టిక్కర్స్ | ల్యామినేషన్ |
| బ్రోచర్స్ | టీషర్టులు, జెండాలు, క్యాప్స్ | బిల్ బుక్స్ | ఐడి కార్డులు |

లీగల్ ఎడ్వైజర్స్ : దాసరి నవీన్ B.com., B.Ed., DES, Geneva
S/o. Vedasri Rev. Dr.D.V.Danial
బుల్లా పూర్ణచంద్రరావు, Advocate, B.Sc., B.L.- 9032101701

న్యాయపరమైన అన్ని విషయములు విజయవాడ న్యాయాస్థానాల పరిధికి లోబడి మాత్రమే. ఈ పత్రికలో ముద్రించే వ్యాసాలు ఆయా రచయితలవి గానే పరిగణించగలరు

### కృతజ్ఞతలు

గత 33 సం॥లలో స్వర్ణదీపిక పత్రికను ప్రోత్సహించి
ఆదరించి అభిమానించిన వారందరికి వినమ్ర కృతజ్ఞతలు
స్వర్ణదీపిక కొంత కాలం దూరమైన..
ఇప్పుడు మళ్ళీ మీ ముందుకు గతంలో వలే మీ ముందుకు రాబోతుంది
మునుపటి వలే మీ ఆదరాభినాలు,
మీ ప్రార్ధనలు స్వర్ణదీపిక పత్రిక కొరకు కొనసాగించగలరని నా ప్రార్ధన

స్వర్ణదీపికకు
చందాలు పంపేవారు క్రిందన గల
కోడ్ లేదా ఫోన్ నెంబర్ ద్వారా పంపగలరు.
మీ పూర్తి అడ్రస్ వాట్సప్ ద్వారా పంపగలరు.

ఫోన్ పే, గూగుల్ పే
720 720 7281

RNI. No. 52996/95
Posting Dates :
Every Month 5th & 20th
Printed Matter
Book-Post

From :
Editor Swarna Deepika,
D.No. 26-14-17, 3rd Floor,
Lavanya Residency,
Opp Zymkhana Ground
Gandhi Nagar, Vijayawada - 3
Email : swarnadeepika1993@gmail.com
Cell : 7207207281, 9392135100